ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

## సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +



మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 27 | ఆదివారం 26 అక్టోబర్ 2025 | పేజీలు - 12 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

## భారీ వర్షాలు

- బంగాళా ఖాతంలో తీవ్ర వాయుగుండం...
- రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీవర్షాలకు అవకాశం...
- తెలంగాణ ప్రాంతాలకూ వర్ష ప్రభావం...
- మంగళవారం నాటికి తీవ్ర తుఫాన్ గా మారే అవకాశం...



**అమరావతి, అక్టోబర్ 25 :**


ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గంటకు 7 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదులుతోందని తెలిపారు. ప్రస్తుతానికి పోర్ట్‌బ్లెయిర్‌కి 440 కిలో మీటర్లు.. విశాఖపట్నానికి 970 కిలో మీటర్లు.. చెన్నైకి 970 కిలోమీటర్లు, కాకినాడకి 990 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కి 1040 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయిందని వివరించారు. ఇది పశ్చిమ - వాయువ్య

మిగతా 2లో



- సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు..
- ఏడాదిలోపే సూపర్ సిక్స్ అమలు
- బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏదే విజయం..
- జీఎస్టీ సంస్కరణల వల్ల సేవింగ్స్ పెరుగుతాయి...
- జాతీయ వార్తాసంస్థ ఇంటర్వ్యూలో సిఎం ....

## ఈ దశాబ్దపు నాయకుడు మోదీనే



**అమరావతి. అక్టోబర్ 25 :**

ఈ దశాబ్దపు నాయకుడు మోదీనే అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వమని కొనియాడారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు తీసుకువస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల హామీ 'సూపర్ సిక్స్'ను విజయవంతంగా అమలు చేస్తోందని వెల్లడించారు. జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. బిహార్ సీఎం నీతీశ్ కుమార్, అధికార కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తానని వెల్లడించారు. 'భారత్‌లో ఎంతో ఆసక్తిని కలిగించే అంశాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని మోదీ 2000 సంవత్సరం నుంచి రాజకీయాల్లో ఉన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఎన్నికల్లో విజయం సాధిస్తూనే ఉంటారు. గతంలో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2014 నుంచి 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతున్నారు. మరో నాలుగు సంవత్సరాలు ఆయనే ఉంటారు. ఈ దశాబ్దం మోదీదే. అంటే ఆటోమెటిగ్గా భారతీయులదే' అని చంద్రబాబు వెల్లడించారు. ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై చంద్రబాబు మాట్లాడారు. వాటివల్ల ప్రజల సేవింగ్స్ పెరుగుతాయని తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగం, ఇతర వ్యాపారవేత్తలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఏ దేశ తలసరి ఆదాయంలోనైనా ఆ దేశంలో నివసించే భారతీయులదే ఆధిపత్యం అని ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ఆయన పేర్కొన్నారు.

మిగతా... 2లో

## ప్రతినెలా మామూళ్లు 31 కోట్లు

- 108, 104 కాంట్రాక్టర్ నుండి ప్రతినెలా ముడుపులు..
- అనుభవం లేని వారికిచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం..
- సంపదను పెంచుకునేందుకు వాడుకుంటున్న నాయకులు..
- ఎక్స్ వేదికగా విడదల రజనీ తీవ్ర విమర్శలు...



**తాడేపల్లి, అక్టోబర్ 25 :**

అనుభవం లేని సంస్థకు బాధ్యత అప్పగించటం అంటే ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేసినట్లే. ప్రజల ప్రాణాలను గాలిలో పెట్టేలా టీడీపీ ప్రభుత్వం కాంట్రాక్టు కట్టబెట్టటం సరికాదు. ఈ కాంట్రాక్టు ఇవ్వటం ద్వారా తెలుగుదేశం పార్టీ నెలకు రూ. 31 కోట్ల మామూళ్లు తీసుకుంటోంది" అంటూ విడుదల రజని ట్వీట్ చేశారు.

2లో

## చిరుని వాడొద్దు

- చిరంజీవి అనుమతి లేకుండా ఆయన ఫోటోలు, పేర్లు వాడరాదు..
- హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఉత్తర్వులు ...
- పోస్టులు, వీడియోలు క్రియేట్ చేసిన 30 మందికి నోటీసులు..



**హైదరాబాద్, అక్టోబర్ 25 :**

అగ్ర కథానాయకుడు చిరంజీవి అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటో, వాయిస్‌లను వాడకూడదని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక మాధ్యమాల వేదికగా తమ పేరు, ఫొటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ పలువురు అగ్ర నటులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఎఐ మార్ఫింగ్, వాయిస్ సింథసైజ్ ద్వారా

మిగతా 2లో

## బస్సు దుర్ఘటనలో వీడిన మిస్టరీ

- ప్రమాదానికి ముందే బైకర్ పడిపోయాడు..
- బైకును తీసే లోపే లాక్కెళ్లిన బస్సు..
- అంతలోనే ప్రమాదం
- కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్..



2లో

**ఆదోని /కర్నూలు, అక్టోబర్ 25**

తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపిన కర్నూలు బస్సు ప్రమాద దుర్ఘటన మిస్టరీ వీడింది. బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో మంటలు చెలరేగి 19 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం నడిపిన శివశంకర్ అనే

## ముగిసిన దుబాయ్ పర్యటన

### హైదరాబాద్‌కు చేరకున్న ఏపి సిఎం చంద్రబాబునాయుడు

**హైదరాబాద్, అక్టోబర్ 25 :**

దుబాయ్ పర్యటన ముగించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ చేరుకున్నారు.. పెట్టుబడులే లక్ష్యంగా మూడు రోజుల పాటు దుబాయ్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో ప్రముఖ వ్యాపారవేత్తలు, యూఏఈ మంత్రులతో.. 25 కీలక సమావేశాల్లో పాల్గొన్నారు.. గల్ఫ్ దేశాల్లోని ప్రవాసాంధ్రులతోనూ సమావేశమయ్యారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు.. ఉన్న వనరులు.. రాష్ట్ర ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు.. ఇలా అన్ని వివరించారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సిఐఐ ఇన్వెస్టర్స్ మీట్‌లో పాల్గొనేందుకు రావాల్సిందిగా అందరినీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు..



## ఆత్మ నిర్భర్ భారత్

### స్వదేశీ, సభాష, స్వభూషతో ఆత్మనిర్భర్ భారత్
### వికసిత్ భారత్ సాధన అందరి లక్ష్యం కావాలి
### వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనంతపురము, అక్టోబర్ 25 :**

ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా స్వదేశీ ఉత్పత్తులు దేశీయంగా తయారు చేయడానికి మనం అందరం ప్రోత్సహించాలని, వికసిత్ భారత్ సాధనలో అందరం పునరంకితం అవుదామని ఆం.ప్ర రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనంతపురంలో "ఆత్మనిర్భర్ భారత్" అంశంపై మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ విశిష్ట ఉపన్యాసం ఇచ్చారు. తన ప్రసంగంలో ఆయన "ఆత్మనిర్భర్ భారత్‌కు మూడు స్తంభాలు స్వదేశీ, స్వభాషా మరియు స్వభూష" అని పేర్కొన్నారు. విద్యార్థులకు ఈ మూడు అంశాల ప్రాధాన్యాన్ని వివరించిన ఆయన, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహిం చాలని, తల్లిభాషపై గర్వం కలిగి

మిగతా 2లో



## ఐవార్లకు విషమ పరీక్ష

- టెట్ అమలులోకి రాకముందు కొలువులు పొందిన ఉపాధ్యాయులందరూ అర్హత పరీక్షలు రాయాల్సిందే..
- రిటైర్మెంట్‌కు 5ఏళ్లు మాత్రమే వున్న వాళ్లకి మినహాయింపు..
- టెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం..
- ఓ వైపు ఆందోళన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు..
- మరో వైపు పుస్తకాలు తీసి చదువుకుంటున్న ఉపాధ్యాయులు..
- రెండేళ్లలో ఉత్తీర్ణత సాధించకుంటే ఇంటికే...
- సుప్రీం ఆదేశాలతో తలబాదుకుంటున్న ఉపాధ్యాయులు..



వివరాలు 2లో

**మా... బాబ్‌జాన్..**

నిర్దేశించిన సమయానికి పాఠశాలకు వెళ్లి తమతమ సబ్జెక్టులు విద్యార్థులకు బోధించి, కాసేపు సహచరులతో సరదాగా గడిపేసి సాయంత్రం తిరిగి ఇంటికి వెళ్లిపోతూ కాలం గడిపేస్తున్న ఉపాధ్యాయులకు సుప్రీం ఆదేశాలు ఓగుదిబండ నెత్తిన వేసినట్టయ్యింది.. టెట్ అమలులోకి రాకమునుపు కొలువులు సంపాదించుకున్న వారందరూ కచ్చితంగా టెట్ పరీక్ష రాసి మీ సామర్థ్యాన్ని నిరూపించుకోవాల్సిందేనన్న సుప్రీం ఆదేశాలతో ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పదవీ విరమణకు 5ఏళ్ల వ్యవధి వున్న వారిని మాత్రం వదిలి టెట్ లేకుండా ఉపాధ్యాయులైన వారందరూ తప్పకుండా పరీక్షలు రాయాల్సిందే.... పాపం ఉపాధ్యాయులు తమతమ సబ్జెక్టులు మాత్రం బోధించేయడమో, చిన్నపిల్లలకు పుస్తకాల్లోని పాఠాలను బోధించేయడమో చేస్తూ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులందరూ విద్యార్థుల్లాగా పుస్తకాలు చేతబట్టి చదువుకోవడం ప్రారంభించారు. సుప్రీం ఆదేశాలకు అణుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా టెట్ పరీక్ష నోటిఫికేషన్ వదలడంతో తమకు ఈ విషమ పరీక్ష తప్పదన్నట్లుగా ఉపాధ్యాయులు భావిస్తున్నారు. రెండేళ్లలో సుమారు 4సార్లు నిర్వహించే టెట్ పరీక్షలో ఖర్మగాలి ఉత్తీర్ణత సాధించకపోతే ఉద్యోగం ఊడినట్లేనని చెప్పుకోవచ్చు...

# ఐవార్లకు విషమ పరీక్ష

(మొదటి పేజి (తరువాయి))

దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు గురువులకు గుదిబండగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహణ తప్పదంటూ సుప్రీం ఇచ్చిన తీర్పుతో ఉపాధ్యాయులు కూడా పుస్తకాలు పట్టి చదువుకుంటున్నారు. విద్యాహక్కు చట్టాన్ని 2009లో చట్టంగా మార్చి 2010లో అమలు చేశారు. అప్పటి నుంచి డిఎస్సీ రాయాలంటే టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్ష రాసి అందులో ఉత్తీర్ణులకే డీఎస్సీ రాసే అవకాశాన్ని కల్పించారు. కాగా 2010కి ముందు ఉపాధ్యాయ వృత్తిలో చదివిన వారికి ఉపాధ్యాయ అర్హత పరీక్ష పెట్టకుండానే డీఎస్సీలో నిర్దేశించిన మెరిట్‌ని బట్టి ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చారు. అప్పుడు డీఎస్సీ రాసి ఉద్యోగాల్లో స్థిర పడ్డ వారు కూడా టెట్ రాయాలని సుప్రీం కోర్టు సెప్టెంబర్ 1న ఆదేశించింది. రిటైర్మెంట్‌కు ఇక ఐదేళ్లు మిగిలిన వారికి మాత్రం ఎటువంటి టెట్ అవసరం లేదని, ఐదేళ్ల పైబడి అవకాశం వున్న ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయ అర్హత పరీక్షను రాయాల్సిందేనని సుప్రీం అదేశించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 4, 2025న టెట్ పరీక్షకు నోటిఫికేషన్ విడుదల చేసింది. డిశెంబర్ మాసంలో టెట్ నిర్వహించనున్నట్లు సమాచారం. ఒక వైపు ఉపాధ్యాయ సంఘాలు దీన్ని వ్యతిరేకిస్తుంటే కొందరు ఉపాధ్యాయులు పుస్తకాలు చేతబట్టి టెట్ రాసేందుకు సిద్ధమవుతున్నారు. టెట్ పరీక్షలో ఎస్సీ, ఎస్టీలకు 60మార్కులు, బీసీలకు 75మార్కులు, ఓసీలకు 95 మార్కులు కటాఫ్ ప్రకటించినట్లు సమాచారం. ఇన్నేళ్లుగా ఉపాధ్యాయులుగా కొనసాగినవారు టెట్ పరీక్షలో తమ సత్తా ఏమిటో తప్పక నిరూపించుకోవాల్సిందే. టెట్ పరీక్షకు రెండేళ్లలో నాలుగుసార్లు అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. ఈ రెండేళ్లలో టెట్ పరీక్షలో ఉత్తీర్ణతను సాధించని ఉపాధ్యాయులు ఉద్యోగాలు వదిలి ఇళ్లకు వెళ్లాల్సి వుంటుంది. ఈనేపథ్యంలో ఏదోలాగా టెట్‌లో ఉత్తీర్ణతను సాధించాల్సిన అవసరం వుంది. అయితే ఉద్యోగంలో చేరినప్పటి నుంచి తమతమ సబ్జెక్టులు మాత్రమే బోధిస్తూ ఉపాధ్యాయులు గడిపేశారు. దీంతో పరీక్షలకు అవసరమయ్యే అన్ని సబ్జెక్టుల పుస్తకాలనూ తిరిగేసే పనిలో తలమునకలవుతున్నారు...

**ఎప్పుడో వచ్చిన కొలువులకు ఇప్పుడు పరీక్షలేంటి.. ఉపాధ్యాయ సంఘాలు..**

విద్యాహక్కు చట్టం అమలు కాకమునపే తాము ఉద్యోగాలు సాధించామని, అప్పుడు అమలులో లేని చట్టం ప్రకారం తిరిగి ఇప్పుడు తమను అర్హత పరీక్ష రాయమనడం విడ్డూరంగా వుందని ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. సుప్రీం తీర్పును సవాలు చేస్తూ ఉపాధ్యాయ సంఘాలు కోర్టును ఆశ్రయించే పనిలో వున్నారు..

**సుప్రీం నిర్ణయం మంచిదే.. మేధావి వర్గం..**

దేశ పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు అర్హత పరీక్ష పెట్టడం మంచిదేనని, సుప్రీం కోర్టు మంచి నిర్ణయం తీసుకుందని మేధావి వర్గం అభిప్రాయ పడుతున్నారు. బోధనపట్ల పట్టు వుండి, విధినిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించే ఉపాధ్యాయులు సుప్రీం ఆదేశాలను వ్యతిరేకించ కుండా అర్హత పరీక్ష రాసి తమ సత్తాను నిరూపించుకోవాల్సిన అవసరం వుందంటున్నారు. ఒక ఉపాధ్యాయులకే కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలంటే కచ్చితంగా ఇలాంటి పరీక్షల నిర్వహణను దేశ వ్యాప్తంగా కొనసాగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# భారీ వర్షాలు... కొనసాగుతున్న వాయుగుండం

(మొదటి పేజి (తరువాయి))

దిశగా కదులుతూ, ఆదివారం నాటికి తీవ్ర వాయుగుండంగా.. సోమవారం ఉదయానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఉత్తర - వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం రాత్రి తీరం దాటే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మచిలీపట్నం కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వివరించారు. తీరం దాటే సమయంలో గరిష్టంగా గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కి తుపాను ముప్పు పొంచి ఉంది. దూసుకొస్తున్న 'మొంథా' తుపానుగా నామకరణం చేశారు. . రాష్టంలో తీరం దాటే అవకాశం ఉంది. దీంతో ఏపీకి వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. 26, 27, 28, 29 తేదీల్లో తుపాను చాలా ప్రభావం చూపిస్తుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో తీవ్రమైన తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. విశాఖపట్నం-తిరుపతి వరకూ దీని ప్రభావం ఉండనుంది. హైదరాబాద్ సహా తెలంగాణ లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏపీలోని తీర ప్రాంత జిల్లాల్లో ఉన్న విద్యా సంస్థలకు 28, 29 తేదీల్లో సెలవు ప్రకటించాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు ప్రయాణాలు మానుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురవ నుండటంతో మచిలీపట్నం, దివిసీమ, విజయవాడ, గుంటూరు, ఏలూరు, గోదావరి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్

## వైకాపా అక్రమాలను బయటకు తీస్తున్నాం...స్థానిక ఎన్నికలు అజెండగా కృష్ణా నేతల భేటీ

## మరోమారు మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరిక

**విజయవాడ, అక్టోబర్ 25 :**

వైకాపా పాలనలో జరిగిన అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామని మంత్రి కొల్లు రవీంద్ర మరోమారు హెచ్చరించారు. రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని నాసిరకం బ్రాండ్లు అమ్మిన జగన్‌కు.. మద్యం గురించి నీతులు మాట్లాడే అర్హత లేదని తేల్చి చెప్పారు. విజయవాడలో ఉమ్మడి కృష్ణా జిల్లా కూటమినేతల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు అజెండాగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాన్ని కూటమి నేతలు ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల సమస్యలపై త్వరలో సీఎంని కలవాలని నిర్ణయించినట్లు తెలిపారు. మాజీ మంత్రులు పేర్ని నాని, జోగి రమేశ్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలన్నారు. ప్రజలు జగన్‌ని నమ్మే పరిస్థితిలో లేరని కొల్లు అన్నారు. కుటుంబంలో వచ్చినట్లే పార్టీలోనూ చిన్న చిన్న గొడవలు రావడం సహజమని, తిరువూరు విషయాన్ని ముఖ్యమంత్రి చూసుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.జగన్ మోహన్‌రెడ్డికి డేటా సెంటర్ అంటే ఏంటో కూడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విశాఖలో గూగుల్ ఏర్పాటును కూడా తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారు పాలన చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. ఉమ్మడి కృష్ణ జిల్లా కూటమి నేతల సమావేశం స్థానిక సంస్థల ఎన్నికలే అజెండాగా జరిగింది. నియోజకవర్గాల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలవాలని నేతలు నిర్ణయించారు. మాజీ మంత్రులు పేర్ని నాని , జోగి రమేష్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని... ఇక నుంచి వైసీపీ నేతల విమర్శలపై ఉమ్మడి జిల్లా నేతలతో సమష్టిగా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం ఇప్పటి నుంచి సిద్ధం చేసుకోవాలని కూటమి నేతలు నిర్ణయించారు. ప్రభుత్వం గత సంవత్సన్నర కాలంగా చేస్తున్న అభివృద్ధిపై రాబోయే కాలంలో చేసే కార్యక్రమాల గురించి సమావేశమైనట్లు సమావేశం అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..వెల్లడించారు. వైసీపీ గతంలో చేసిన అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా అభివృద్ధికి ఏం చేయాలనే అంశంపై చర్చించినట్లు చెప్పారు. జగన్‌కు మద్యం గురించి మాట్లాడే అర్హత లేదని.. పనికి రాని బ్రాండ్‌లు అమ్మిన ఘనత జగన్ దే అంటూ దుయ్యబట్టారు. ఏపీ సురక్ష యాప్‌ను ఇప్పటి వరకు రెండున్నర లక్షల మంది వాడుతున్నారని తెలిపారు. ప్రజలు జగన్‌ను నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి అన్నారు. తిరువూరు ఘటనపై స్పందిస్తూ.. కుటుంబంలో చిన్నచిన్న గొడవలు రావడం సహజమన్నారు. అయినా ఆ విషయాన్ని ముఖ్యమంత్రి చూస్తున్నారని తెలిపారు. ఈరోజు జిల్లా అభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. నిన్న కర్నూలులో జరిగిన బస్సు దుర్ఘటన చాలా దురదృష్టకరమని మంత్రి కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.



# కర్నూలు ఘటనతో మేల్కొన్న ఆర్టీఏ అధికారులు

**విజయవాడ, అక్టోబర్ 25 :**

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంతో ఆర్టీఏ అధికారులు అప్రమత్తం అయ్యారు.. ఇటు, తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్.. మరోవైపు బెంగళూరులోనూ ఆర్టీఏ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.. దీంతో, కాలం చెల్లిన బస్సులను రోడ్డుపైకి రాకుండా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.. మరోవైపు.. కర్నూలులో బస్సు ప్రమాదం దృష్ట్యా ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు రవాణా శాఖ అధికారులు.. రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రైవేటవాహనాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్ బస్సులపై ఈ రోజు ఇప్పటికే 289 కేసులు నమోదు చేశారు.. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 18 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేశారు.. విజయవాడలో సాయంత్రం వరకు దాడులు కొనసాగాయి. ఆర్టీఏ అధికారుల తనిఖీలు.. చేసి అగ్నిమాపక పరికరాలు లేని ప్రైవేటు ట్రావెల్స్‌కు భారీగా జరిమానాలు విధించారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఇప్పటి వరకు 7.08 లక్షల రూపాయల వరకు జరిమానా విధించారు.. అత్యధికంగా ఏలూరులో 55 కేసులు నమోదు కాగా.. 3 ట్రావెల్స్ బస్సులు సీజ్ చేశారు.. తూర్పు గోదావరి జిల్లాలో 17 కేసులు నమోదు కాగా.. 4 బస్సులు సీజ్.. కోనసీమ జిల్లాలో 27, చిత్తూరు జిల్లాలో 22, కర్నూలు జిల్లాలో 12, విశాఖలో 7, నంద్యాలలో 4 కేసులు నమోదు చేశారు అధికారులు.. సరైన ధ్రువపత్రాలు లేని 8 బస్సులు, అత్యవసర ద్వారం లేని 13 బస్సులు, ఫైర్ పరికరాలు లేని 103 బస్సులు, ప్యాసింజర్ లిస్టు లేని కారణంగా 34 బస్సులు, ఇతర ఉల్లంఘనలపై 127 బస్సులపై కేసులు నమోదయ్యాయి.. ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు.. మరోవైపు.. ఇప్పటికే విజయవాడ నుంచి బెంగళూరు, హైదరాబాద్ వైపు వెళ్లే పలు ప్రైవేట్ ట్రావెల్స్ బుకింగ్స్ రద్దు చేస్తున్నాయి పలు ట్రావెల్స్ సంస్థలు..




# నల్లమాడలో పరిశుభ్రతా చర్యలు

**తెలుగోడు వార్తకు స్పందన**

**నల్లమాడ, అక్టోబర్ 25 :**

శ్రీ సత్యసాయి జిల్లాలోని మండల కేంద్రమైన నల్లమాడలో పంచాయతీ పాలకులు శనివారం పారిశుధ్యపనులు చేబట్టారు. ఈనెల 13వ తేదీన పారిశుధ్యం పట్టని పాలకులు పేరిట తెలుగోడు దినపత్రికలో వచ్చిన వార్తకు ఎట్టకేలకు పంచాయతీ పాలకులు స్పందించారు. దీంతో సర్పంచ్ రమావత్ భారతీ ఛాంప్లానాయక్, పంచాయతీ కార్యదర్శి దాదాసాహెబ్‌లో బస్టాండ్ కూడాలిలో పరిశుభ్రతా చర్యలకు శ్రీకారం చుట్టారు. బస్టాండ్ వద్దనున్న ప్రధాన బ్రిడ్జి వద్ద పేరుకుపోయిన చెట్లపొదలు, చెత్తాచెదారాలను శుభ్రం చేయించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎటువంటి దోమకారక రోగాలు సోకుండా జాగ్రత్తలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. బ్రిడ్జివద్ద చెత్తాచెదారాలు పేరుకుపోయి అనునిత్యం పందుల స్వైర విహారం జరుగుతూ దుర్వాసన వెదజల్లేది. దాంతోపాటు బ్రిడ్జికి రెండువైపులా పిచ్చిమొక్కలు పెరగడంతో దోమల అభివృద్ధి అధికంగా వుండి ఆప్రాంతంలో నివాసాలున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. పిచ్చిమొక్కలు తొలగించడంతో ఆ ప్రాంతమంతా పరిశుభ్ర వాతావరణం నెలకొంది. అదేవిధంగా చిలగొర్లపల్లి గ్రామానికి వెళ్లు దారిలో వున్న చెత్తాచెదారాలు, మసీదు వెళ్లు దారిలో వున్న కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగిస్తామని తెలగించాల్సిన అవసరం వుంది. కురుస్తున్న వర్షాల కారణంగా బురద పేరుకుపోయి దోమల అభివృద్ధి జరిగే అవకాశం వుందని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మలేరియా అధికారులు కూడా ఆ ప్రాంతంలో దోమల నిర్మూలన చర్యలు చేబట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.








# ఈ దశాబ్దపు నాయకుడు మోదీనే

(మొదటి పేజి (తరువాయి))

ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు పలువురు వ్యాపారవేత్తలతో భేటీ అయ్యారు. వచ్చే నెలలో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానించారు. వచ్చే నెలలో ఆర్సెలార్‌మిత్తల్ నిప్పాన్ స్టీల్ ఎ÷-లాంట్‌కు ఆంధ్రాలో శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయం, ఉద్యానరంగం, లాజిస్టిక్స్, రాజధాని నగరం అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 750 వరకు సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామంటూ రియల్ టైమ్ గవర్నెన్స్ గురించి పేర్కొన్నారు. అలాగే తెలుగు కమ్యూనిటీ గురించి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఒకరోజు ఈ గ్రహంపై అత్యంత ప్రభావవంతమైన సమాజంగా తెలుగు కమ్యూనిటీ నిలుస్తుందని, ఆ దిశగా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. గత 15 నెలల్లో తమ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సేకరించిందని, మరో రూ.5లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

# ప్రతినెలా మామూళ్లు 31కోట్లు

(మొదటి పేజి (తరువాయి))

108, 104ల నిర్వహణ కాంట్రాక్టును టీడీపీ నేతకు కట్టబెట్టటంపై కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి విడదల రజని మండిపడ్డారు. ఎలాంటి అనుభవం లేని సంస్థకు ప్రజల ప్రాణాలు కాపాడే అంబులెన్స్ బాధ్యత అప్పగిస్తారా? అంటూ ఎక్స్ వేదికగా విడుదల రజిని నిలదీశారు. 108, 104లను కూడా టీడీపీ నేతలు ఆదాయ వనరుగా మార్చుకోవటం దారుణమన్నారు. తమ సంపదను పెంచుకోవటానికి ఆంధ్రుల లైఫ్ లైన్ లాంటి 108, 104లను వాడుకుంటున్నారంటూ విడుదల రజిని దుయ్యబట్టారు."వైఎస్సార్సీపీ హయాంలో ఆ అంబులెన్సుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాం. కానీ టీడీపీ ప్రభుత్వం వాటిని తమ సంపాదన కోసం వాడుకుంటోంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో అనేక కొత్త అంబులెన్సులను తెచ్చాం. సాంకేతికంగా కూడా వాటిని మరింత అభివృద్ధి చేసి 24ఐ7 అందుబాటులో ఉంచాం. ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో మేళ్లు చేశాం. ఆ అంబులెన్సుల ద్వారా పల్లెలు, పట్టణాల్లోని ప్రజలకు అత్యసవర పరిస్థితుల సమయంలో ప్రాణాలు కాపాడటానికి వీలయింది. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం ఆ అంబులెన్సుల కాంట్రాక్టును భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్కు అప్పగించారన్నారు...ఆ సంస్థ డైరెక్టర్ టీడీపీ నేత డాక్టర్ పవన్ కుమార్ దోనేపూడి. ఆయన గతంలో టీడీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడుగా కూడా పని చేశారు. ఆయన సంస్థ టర్నోవర్ కేవలం రూ.5.52 కోట్లు మాత్రమే. అలాంటి ఆర్థిక సామర్థ్యం లేని సంస్థకు 108, 104 నిర్వహణ కాంట్రాక్టును ఎలా కట్టబెడతారు?. ఎంతో అనుభవం ఉన్న జివికె. ఈఎమ్మార్ఐ లాంటి సంస్థలను కాదని టీడీపీ నేత సంస్థకు ఎందుకు కాంట్రాక్టు ఇచ్చారు?. అనుభవం లేని సంస్థకు బాధ్యత అప్పగించటం అంటే ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేసినట్లే. ప్రజల ప్రాణాలను గాలిలో పెట్టేలా టీడీపీ ప్రభుత్వం కాంట్రాక్టు కట్టబెట్టటం సరికాదు. ఈ కాంట్రాక్టు ఇవ్వటం ద్వారా తెలుగుదేశం పార్టీ నెలకు రూ. 31 కోట్ల మామూళ్లు తీసుకుంటోంది" అంటూ విడుదల రజని ట్వీట్ చేశారు.

# బస్సు దుర్ఘటనలో వీడిన మిస్టరీ

(మొదటి పేజి (తరువాయి))

యువకుడు కూడా మృతి చెందాడు. అయితే, బైక్‌పై శివశంకర్ వెనుక కూర్చున్న వ్యక్తిని ఎర్రిస్వామిగా పోలీసులు గుర్తించారు. అతన్ని పలు కోణాల్లో ప్రశ్నించి కీలక ఆధారాలు సేకరించారు. కేసు వివరాలను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాకు వెల్లడించారు. శుక్రవారం జరిగిన బస్సు ప్రమాద ఘటన దర్యాప్తులో భాగంగా బైక్ నడుపుతూ చనిపోయిన శివశంకర్‌తో పాటు వెనుకాల కూర్చున్న వ్యక్తి ఎర్రిస్వామి అలియాస్ నానిగా గుర్తించాం. అతన్ని పలు కోణాల్లో విచారించాం. ఎర్రిస్వామి, పల్సర్ బైక్ నడుపుతున్న శివశంకర్ ఇద్దరూ కలిసి లక్ష్మీపురం గ్రామం నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2గంటలకు తుగ్గలికి బయల్దేరారు. మార్గ మధ్యలో అర్ధరాత్రి 2.24 గంటలకు కియాషోరూమ్ సమీపంలోని ఉన్న పెట్రోల్ బంక్ వద్ద రూ.300 పెట్రోల్ పోయించుకున్నారు. అక్కడి నుంచి బయల్దేరిన కొద్ది సేపటికే చిన్నటేకూరు సమీపంలో శివశంకర్ బైక్ నడుపుతూ స్కిడ్ అయి.. రోడ్డుకు కుడివైపు ఉన్న డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై వెనుక ఉన్న ఎర్రిస్వామి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రోడ్డు మధ్యలో పడి ఉన్న శివశంకర్‌ను పక్కకు తీసి, బైక్‌ను తీద్దామనుకునే సరికి అంతలోనే వేగంగా వచ్చిన బస్సు బైక్‌ను ఢీకొని కొద్ది దూరం ఈడ్చు కెళ్లింది. బస్సు కింద మంటలు రావడంతో ఎర్రిస్వామి భయపడి అక్కడి నుంచి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లి పోయాడు. బస్సు ప్రమాద ఘటనపై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో తదుపరి విచారణ కొనగిస్తున్నాం అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# చిరుని వాడొద్దు

(మొదటి పేజి (తరువాయి))

ప్రతిష్ట దెబ్బతింటోందని నటీనటుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో చిరంజీవి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, చిరంజీవికి అనుకూలంగా తీర్పునిచ్చింది. టీఆర్పీ, లాభాల కోసం చిరంజీవి పేరును దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. ఎట్టి పరిస్థితుల్లో చిరంజీవి పేరును వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించవద్దని హెచ్చరించింది. మార్ఫింగ్ చేసిన డిజిటల్ వేదికలపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే ఇలాంటి పోస్టులు, వీడియోలను క్రియేట్ చేసిన 30 మందికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 27కి వాయిదా వేసింది. తాజాగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ కలిసినప్పుడు ఇదే విషయమై చిరంజీవి ఫిర్యాదు చేశారు. దీనిని సమర్థంగా అమలులోకి తీసుకురావడానికి న్యాయ నిపుణుల సలహాలు కోరారు. ఇటువంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు చట్టాలు మరింత కఠినంగా ఉండాల్సిన అవసరంపై ఇరువురు చర్చించారు. న్యాయస్థానంలో తనకు అనుకూలంగా తీర్పు రావడంలో కృషి చేసిన అడ్వకేట్ ఎస్.నాగేశ్ రెడ్డి, ఆయన బృందానికి చిరు ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు.

# ఆత్మ నిర్భర్ భారత్

(మొదటి పేజి (తరువాయి))

ఉండాలని, మన సంస్కృతి, వారసత్వాన్ని విలువైనదిగా భావించాలని సూచించారు. భారతదేశం చారిత్రాత్మకంగా స్వయం సమృద్ధి కలిగిన దేశమని, ప్రపంచంలో అతిపెద్ద ఎగుమతిదారుగా నేడు నిలిచిందని ఆయన అన్నారు. అయితే, వెయ్యి సంవత్సరాల విదేశీ పాలన తర్వాత మనం దిగుమతులపై ఆధారపడే పరిస్థితికి చేరామని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత భారత్ ప్రపంచంలోని మూడవ అగ్ర ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదిగుతుందని ఆయన అన్నారు.కోవిడ్ సమయంలో భారతదేశం తన అసలైన సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపిందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం భారత్ విఫలమవుతుందని భావించిన వేళ, మనం స్వయం ఆధారంగా మాస్కులు, టెస్ట్ కిట్లు, వ్యాక్సిన్ కూడా తయారు చేశామని, కోవిడ్ ముగిసే నాటికి మన దేశ ప్రజలందరికీ వ్యాక్సిన్ అందించి, 100కు పైగా దేశాలకు అందులో అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశానికి కూడా వ్యాక్సిన్ పంపినట్లు గుర్తుచేశారు. అప్పటి నుంచి ప్రధాని నరేంద్ర మోదీ గారు "ఆత్మనిర్భర్ భారత్"ను కేవలం సిద్ధాంతంగా కాక, ఆచరణలో చూపించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.ఏ. కోరి మాట్లాడుతూ 2047 నాటికి భారత్‌ను పూర్తిగా స్వయం సమృద్ధి కలిగిన దేశంగా తీర్చిదిద్దడమే దేశ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధానకి విశ్వవిద్యాలయ కొత్త క్యాంపస్ వర్చువల్ ప్రారంభోత్సవం సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. విద్యా మంత్రిత్వశాఖ డైరెక్టర్లు ప్రథమ దశ నిర్మాణం అకడమిక్, హాస్టల్, పరిపాలనా భవనాల వేగవంతమైన పూర్తి కోసం చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.డీన్, రిజిస్ట్రార్ (ఇన్‌చార్జ్) ఆచార్య సి. షీలారెడ్డి మంత్రివర్యులకు, ఇతర ప్రముఖులకు స్వాగతం పలికారు. "ఆత్మనిర్భర్ భారత్" దేశాన్ని అభివృద్ధి భారత్‌గా మార్చే మార్గమని ఆమె అన్నారు.కార్యక్రమం ముగింపులో డీన్ (విద్యార్థుల సంక్షేమం) ప్రొఫెసర్ జి. రాంరెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ, మంత్రివర్యులు పేర్కొన్న మూడు స్తంభాలకు మరో స్తంభాన్ని జోడిస్తూ "స్వాభిమానమే ఆత్మనిర్భర్ భారత్‌కు నాలుగవ స్తంభం" అని అన్నారు. అనంతరం మంత్రి అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నందలి డేటా సెంటర్ తదితర విభాగాలను సందర్శించారు.




చాగల్లు రిజర్వాయర్ నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

# చాగల్లు రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

## ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి ..

**తాడిపత్రి, అక్టోబర్ 25:**
పెద్ద పప్పూరు మండలంలోని చాగల్లు రిజర్వాయర్ మంచి పెన్నా నది, పెండేకల్లు రిజర్వాయర్‌కు తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి శనివారం నీటిని విడుదల చేశారు. కార్తీక మాసం పురస్కరించుకొని చాగల్లు రిజర్వాయర్ నుంచి పెన్నా నదికి, పెండేకల్లు రిజర్వాయర్‌కి నీటిని విడుదల చేసిన శాసనసభ్యులు జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పై నుంచి చాగల్లు రిజర్వాయర్ కు 460 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందని అధికారులు తెలిపారన్నారు. చాగల్లు రిజర్వాయర్ నుంచి పెన్నా నదికి 250 క్యూసెక్కులు, పెండేకల్లు రిజర్వాయర్ కు 200 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. చాగల్లు రిజర్వాయర్ నీటిని విడుదల చేయడంతో నదీ పరివాహక రైతులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# ధ్వజస్తంభ ప్రతిష్ఠకు ఎమ్మెల్యేకి ఆహ్వానం

**కనేకల్లు, అక్టోబర్ 25 :**
మండల పరిధిలోని మాల్యం గ్రామంలో నెలకొన్న పురాతన ప్రసిద్ధిగాంచిన బచ్చన కళేశ్వర స్వామి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టకు విచ్చేయాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులను శనివారం మాల్యం గ్రామానికి చెందిన గ్రామస్తులు రాయదుర్గం ఎమ్మెల్యే ఛాంబర్ లో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి శాలువా, పూలమాలతో సత్కరించి ప్రతిష్టకు విచ్చేయాలని ఆహ్వానం విచ్చేయాలనిపలికారు. నవంబర్ 2, 3 తారీకులలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త విజయకుమార్ తెలిపారు కాబట్టి ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే విచ్చేసి ధ్వజస్తంభ ప్రతిష్ట విజయవంతం కావాలని ఆశీర్వదించాల కోరామన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో టిడిపి నాయకుడు శరభన్న గౌడ్, ప్రభాకర్, పాటిల్ నాగరాజు, అర్చక స్వామి వీరభద్ర పాల్గొన్నారు.


ధ్వజస్తంభ ప్రతిష్టకు ఎమ్మెల్యే కాలువను ఆహ్వానిస్తున్న మల్యం గ్రామస్తులు

# సలాం కుటుంబాన్ని ఆదుకుంటాం

## టిడిపి కార్యకర్తకు రూ.లక్ష ఆర్థిక సాయం.. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ..

**కనేకల, అక్టోబర్ 25 :**
తెలుగుదేశం పార్టీలో ఎవరికి ఇబ్బంది వచ్చిన ఓ కుటుంబ సభ్యుడిగా ఆదుకోవడానికి పార్టీ సిద్ధంగా ఉంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. కనేకల్లు పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త సలాం కుటుంబాన్ని శనివారం ఆయన పరామర్శించారు. పార్టీ తరఫున రూ.50వేల నగదుతో పాటు జామియా మసీద్ తరపున ముర్షద్ పీర్ ఖాద్రి మరో రూ.50,000 కలిపి రూ. లక్ష ఆ కుటుంబానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. బండల పాలిసింగ్ యూనిట్లో పనిచేస్తూ ప్రమాదవశాత్తు సలీం గాయపడ్డ విషయాన్ని ఇటీవల తెలుగుదేశం పార్టీ నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. దాంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో నేడు నగదు సాయం అందించామన్నారు. టిడిపి కార్యకర్తలు ఏ ఇబ్బందుల్లో ఉన్న పార్టీ వారికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. బాధితుడు సలాం మాట్లాడుతూ తన భార్య సైతం పనిచేసే పరిస్థితుల్లో లేనందున ఈ సాయం కొంత కాలం పాటు తన కుటుంబ పోషణకు ఉపయోగపడుతుందని తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి మురుషత్ పీర్ ఖాద్రి కి తన కుటుంబం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు సలాం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప, మాజీ ఎంపిపి ఫక్రుద్దీన్, నేమ్ సాహెబ్, నాగభూషణ చౌదరి అనిల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం అందిస్తున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, ముర్షద్ పీర్ ఖాద్రి

# జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో బెళుగుప్ప విద్యార్థి పురుషోత్తం నాయక్ ప్రతిభ

## అభినందించిన హెచ్ఎం వెంకటప్రసాద్,పిడి గోపాల్ రెడ్డి..

**బెళుగుప్ప, అక్టోబర్ 25:**
అనంతపురంలో ఈనెల 21వ తేదీ జరిగిన అండర్ -17 వాలీబాల్ ఇంటర్ డివిజనల్ పోటీలలో బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి పురుషోత్తం నాయక్ అత్యంత ప్రతిభను కనబరిచినట్లు హెచ్ఎం వెంకట ప్రసాద్, పిడి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీలలో కళ్యాణదుర్గం డివిజనల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ జట్టులో పురుషోత్తం నాయక్ ఆడి మంచి ప్రతిభను కనబరిచడం తో శనివారం ప్రార్థన సమయంలో హెచ్ఎం వెంకటప్రసాద్,పిడి గోపాల్ రెడ్డి పురుషోత్తం కు మెడల్ వేసి అభినందించారు. వీరితోపాటు డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ, ఉపాధ్యాయ బృందం అభినందించారు


పురుషోత్తంనాయక్‌కు అభినందిస్తున్న దృశ్యం

# ప్రజా ఉద్యమం పోస్టర్లు విడుదల

## 28న భారీ ర్యాలీ.. :వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి..

**కనేకల్లు, అక్టోబర్ 25:**
ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం పోస్టర్లను నియోజకవర్గంలోని హీరేహాల్, కనేకల్లులో వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మెట్టు విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఈనెల 28వ తేదీన రాయదుర్గం నియోజకవర్గంలో ర్యాలీ చేపడుతున్నామన్నారు. కాబట్టి ఈ ప్రజా ఉద్యమంలో ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అనుబంధ విభాగాల అధ్యక్షులు ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చి 16 నెలలలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంని అవినీతిలో కూరుకుపోయి ఎక్కడ చూసినా అక్రమాలు అన్యాయాలు దౌర్జన్యాలు రాజ్యమేలుతున్నాతు అభివృద్ధి శూన్యం అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో నిర్మాణం చేపట్టి అందులో ఐదు అందుబాటులోకి తెచ్చారన్నారు. మరో రెండు కళాశాలలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నా తరుణంలో చంద్రబాబు సీఎం అయ్యి రాష్ట్రంలో 10 కళాశాలలను తన అనే వాళ్లకు కట్టబెట్టేందుకు జీవో విడుదల చేశారన్నారు. ప్రజాధనం ప్రభుత్వాస్తులను నిలువు దోపిడీ చేయడం కోసమే పిపిపి మోడల్ పేరుతో చంద్రబాబు కూటమి సర్కార్ భారీ స్కాంకు తెరలేపిందన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలోని మెడికల్ కళాశాలు ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు.

వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ఉద్యమం చేపట్టామన్నారు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ ఓ యజ్ఞంల కొనసాగుతుందన్నారు. ఇంకా ఈ ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో భాగంగా అక్టోబర్ 28వ తేదీన అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహించి ఆర్డీవోలు, తాసిల్దారులకు వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపే వరకు వైయస్సార్సీపి పోరుబాట కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం మండలాల నుండి ఎన్నుకోబడిన అనుబంధ విభాగాల అధ్యక్షులు ఎంపీపీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అభిమానులు వైసీపీ కుటుంబ సభ్యులు ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాఉద్యమం పోస్టర్లు విడుదల చేస్తున్న వైసీపీ నాయకులు

# తడిసిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి.. రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రాముడు యాదవ్..

**యాడికి, అక్టోబర్ 25 :**
వర్షాలకు తడుస్తున్న పంటలను కొనుగోలు చేసి రైతులను అధుకోవాలని రైతు సంఘం నాయకులు కోరారు. కిష్టిపాడు గ్రామంలో శనివారం రైతులతో కలసి వర్షంతో తడిసిన మొక్కజొన్న, వేరుశనగ నూర్పిడిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఖరీఫ్ లో వేసిన పంటలు నూర్పిడి చేసి రోడ్డుమీద ఆరబోస్తుంటే వర్షంతో నాని పంటలన్నీ తడిసిపోతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే రైతు సేవా కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలన్నారు. మొక్కజొన్న పంట ఎకరాకి పెట్టుబడి రూ. 30,000 రూపాయలు పెడుతుంటే నెల కిందట రూ. 2,300 ఉన్న మొక్కజొన్న క్వింటా ధర ఈరోజు రూ. 1,700కు రావడం రైతులను నష్టపరచడమే ప్రభుత్వ ధ్యేయంగా కనిసిస్తోందన్నారు. క్వింటాలు మొక్కజొన్నను రూ. 2,300తో కొనుగోలు చేయాలన్నారు. వేరుశనగ 42 కిలోల బస్తా రూ. 3,500తో కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించి పత్తి క్వింటా ధర రూ. 10వేల తో కొనుగోలు చేయాలన్నారు. రైతులు పండించిన పంటలన్నీ ప్రభుత్వమే రైతు సేవ కేంద్రం ద్వారా గిట్టుబాటు ధర అందించి కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు ఓబిరెడ్డి, ఆదినారాయణ, వడుగూరు సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగసామి, రైతు సంఘం నాయకులు ఆది రంగారెడ్డి, అల్లా బకాష్, చారు వెంకటరాముడు, బద్దెల రామాంజనేయులు, సుంకన్న, సుబ్బరాయుడు, నారాయణస్వామి, మధు తదితరులు పాల్గొన్నారు.


కిష్టపాడు గ్రామంలో వర్షానికి తడిచి నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు


కిష్టపాడు గ్రామంలో వర్షానికి తడిచి నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

# విద్యార్థులు విభిన్న సరళిలో ఆలోచించాలి

## సీ.వీ.ఆర్.టీ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ భాస్కర్ రెడ్డి ..

**తాడిపత్రి, అక్టోబర్ 25:**
విద్యార్థులందరూ విభిన్న సరళిలో ఆలోచించాలని సర్ సీవీరామన్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. అనంతపురం రోడ్‌లోని సర్ సీవీ రామన్ ఇంజనీరింగ్ కళాశాలలోని సెమినార్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల చైర్మన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురంలో జరిగిన వికాసిత్ భారత్ బిల్డథాన్ కార్యక్రమంలో సర్ సీవీరామన్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి నలుగురు విద్యార్థులు హాజరారైనారన్నారు. అందులో చాంద్ హాఫీజ్ నవాజ్ విభిన్న తరహా ఆలోచనతో ఒక మంచి ప్రెజెంటేషన్ ఇచ్చాడన్నారు. వికాసిత్ భారత్, ఆత్మ నిర్భర్ కోసం పిలుపు కార్యక్రమంలో చాంద్ హాఫీజ్ నవాజ్ ప్రెజెంటేషన్ చాలా బాగా ఇచ్చాడని జిల్లా సైన్స్ అధికారి బాలమురలీకృష్ణ అభినందించారని తెలిపారు. విద్యార్థులు తమ విభిన్న ఆలోచనలను కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకొనివస్తే కాలేజీ తరపున స్కాలర్ షిప్ అందజేసి, మీ ఆలోచనలను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రిన్సిపాల్ ఇందుధర రెడ్డి మాట్లాడుతూ వికాసిత్ భారత్, ఆత్మ నిర్భర్ బిల్డథాన్ ఓరియంటేషన్ కార్యక్రమంలో మెడి బెడ్ ట్రాకర్ వెబ్ అప్లికేషన్‌తో కాలేజీలో మూడవ సంవత్సరం సిఎస్ఇ చదువుతున్న విద్యార్థి చాంద్ హాఫీజ్ నవాజ్ ఆకట్టుకున్నాడని పత్రికలలో వచ్చిన కథనాలను విద్యార్థులకు చూపించారు. చాంద్ హాఫీజ్ నవాజ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కొత్త ఆలోచనలను తమ దృష్టికి తీసుకొనివస్తే చైర్మన్ భాస్కర్ రెడ్డి చెప్పినట్లు స్కాలర్ షిప్ అందజేస్తామని తెలిపారు. అనంతరం చాంద్ హాఫీజ్ నవాజ్ మాట్లాడుతూ మెడి బెడ్ ట్రాకర్ ప్రాజెక్ట్ గురించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలలో బెడ్‌లు ఉన్నాయో, లేదో వెబ్ అప్లికేషన్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా భారీ ప్రమాదం సంభవించినప్పుడు అంబులెన్స్ వారు తన వెబ్ అప్లికేషన్ ద్వారా ఏ ఆసుపత్రిలో బెడ్‌లు ఖాళీగా ఉన్నాయో తెలుసుకునే అవకాశం ఉందని, తద్వారా క్షతగాత్రులకు తక్షణమే అక్కడికి తరలించి వైద్య సేవలు అందించవచ్చునని తెలిపారు. సామాన్య ప్రజలు కూడా అత్యవసర పరిస్థితులలో ఈ వెబ్ అప్లికేషన్ ద్వారా తమకు దగ్గరలోని ఆసుపత్రులలో అత్యవసర వైద్య సేవలు పొందవచ్చునని అన్నారు. రానున్న రోజుల్లో ఈ వెబ్ అప్లికేషన్ ను ఆండ్రాయిడ్ యాప్‌గా రూపొందిస్తానని చాంద్ హాఫీజ్ నవాజ్ తెలిపారు. ఈ యాప్‌లో బ్లడ్, ఆర్గన్ బ్యాంక్ సేవలను అందుబాటులోకి తెస్తానని అన్నారు. తోటి విద్యార్థులు తమ విభిన్న ఆలోచనలను మెరుగు పరచుకొనేందుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఓడిలు రామిరెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, నాగేంద్ర, రవి కిరణ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


అభినందన సభలో మాట్లాడుతున్న చాంద్ హాఫీజ్ నవాజ్


చాంద్ హాఫీజ్ నవాజ్‌ను అభినందిస్తున్న చైర్మన్ భాస్కర్ రెడ్డి, అధ్యాపక బృందం


శ్రీకంఠం రామచంద్రకు నివాళులర్పిస్తున్న బెస్త సేవా సంఘం నాయకులు

# రిటైర్డ్ హెడ్మాస్టర్ శ్రీకంఠం రామచంద్రకు నివాళి

**అనంతపురం రూరల్, అక్టోబర్ 25:**
రిటైర్డ్ హెడ్మాస్టర్ శ్రీకంఠం రామచంద్ర సమస్మరణ దినం సందర్భంగా బెస్త సేవా సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కేవీ రమణ మాట్లాడుతూ రామచంద్ర ఆదర్శంగా బతకడంతో పాటు, నీతి నిజాయితీగా తన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చి ఎంతోమంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేసి మంచి పేరు తెచ్చుకున్నాంన్నారు. అది బెస్త జాతికే గౌరవమని, మన జాతిలో ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తుది శ్వాస వరకు నీతి నిజాయితీగా బతకడమే మనిషి జన్మకు సార్థకత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంగప్ప, ట్రెజరర్ నాగేంద్ర, గంగపుత్ర కమ్యూనిటీ హాల్ బాధ్యులు హరినాథ్ బాబు, జిల్లా కార్యదర్శి నారాయణ మూర్తి, వెంకట్, సత్యసాయి జిల్లా నాయకులు వెంగముని తదితరులు పాల్గొన్నారు.


గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది

# నదీ పరివాహక ప్రాంతాల్లోకి వెళ్లవద్దు

**కనేకల్, అక్టోబర్ 25:**
రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మగట్ట ప్రాంతంలో ఉన్న భైరవాణి దిబ్బ ప్రాజెక్టు నుండి దిగువ ప్రాంతానికి నీటిని శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కనేకల్ మండలం పరిధిలోని వేదావతి హగిరి నదీ పరివాహక ప్రాంతాల దరిదాపుల్లోకి ప్రజలుదరిదాపుల్లోకి వెళ్లరాదని కనేకల్ మండల పోలీసులు తెలిపారు మండలంలోని రచ్చుమర్రి గంగలాపురం, మాల్యం,కళేకుర్తి గ్రామాలలో దండోరా వేయించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. చిన్నపిల్లలను పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని బయటకి వదలరాదన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కుంకుమాలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి, అక్టోబర్ 25:**
శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్తీక మాసం ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజున శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.



అనంతరం కుంకుమ, పట్టు వస్త్రాలతో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు కుంకుమా లంకరణలో స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతపురం జిల్లా నుంచే కాకుండా నంద్యాల, కడప జిల్లాల నుంచి భక్తులు పోటెత్తారు.


సుందర అలంకరణలో శ్రీ రంగనాథ స్వామి

# ఆలూరు కోన శ్రీ రంగనాథ స్వామికి విశేష పూజలు

**తాడిపత్రి, అక్టోబర్ 25:**
మండల పరిధిలోని ఆలూరు కోనలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో కార్తీకమాసం తొలి శనివారం పునస్కరించుకొని శ్రీ రంగనాథ స్వామికి విశేష పూజలు గావించారు. శ్రీ రంగనాథ స్వామికి అభిషేకాలు, అర్చనలు గావించిన అనంతరం ఆకుపూజతో, వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి, పూజలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ శేష తల్ప రంగనాథ స్వామి సుందర అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు.

## నేడు రచ్చబండ కార్యక్రమం

**మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్..**

**అమరాపురం, అక్టోబర్ 25:** మండలంలో 11 గ్రామ పంచాయతీలలో రచ్చబండ కార్యక్రమం ఆయా పంచాయతీ కన్వీనర్లు నిర్వహించాలని వైయస్సార్ సి.పి. మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ పేర్కొన్నారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ముమ్మరంగా చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వైయస్సార్ సి.పి. సమన్వయ కర్త ఈరలక్కప్ప పాల్గొంటారని ఆయన తెలిపారు.



## విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం విజయవంతం చేయండి

**అగళి మండలం సింగిల్ విండో అధ్యక్షులు ఆర్.కుమారస్వామి..**

**అగళి, అక్టోబర్ 25 :** ఈనెల 27న బేగార్లపల్లిలో శాసనసభ్యులు ఎం స్ రాజు,మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి 20 మంది శాసనసభ్యులు అలాగే పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్న సందర్భంగా అగళి మండలం లో భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకని మృతి

**మరొకరికి తీవ్ర గాయాలు...**

**అగళి, అక్టోబర్ 25 :** మండల పరిధిలోని బొమ్మసరనపల్లి గ్రామానికి చెందిన పూజారీ చంద్రప్ప, అనిత దంపతుల చిన్న కుమారుడు తనూ (19) కర్ణాటక ప్రాంతం హిరియూరు దగ్గర శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అక్షయ్ తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని గ్రామస్థులు తెలిపారు. మధుగిరి లో తనూ డిప్లమా మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తూ ఉండేవాడని తన బంధువుల వూరికి రాగినింగనపల్లి గ్రామానికి చెందిన మిత్రుడు అక్షయ్ తో కలసి ఇద్దరు ద్విచక్ర వాహనంలో వెళ్లుతున్న సమయంలో కర్ణాటక రాష్ట్రం హీరియూరు సమీపంలో ద్విచక్ర వాహనం లారీకి ఢీ కొట్టడంతో తను అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. అక్షయ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.



మృతి చెందిన తనూ

## విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం విజయవంతం చేయండి

**మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్..**

అగళి, అక్టోబర్ 25 : ఈనెల 27న మడకశిర మున్సిపాలిటీ పరిధిలో బేగార్లపల్లి, రొల్ల మండలం రత్నగిరి గ్రామాల్లో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ల ఆధ్వర్యంలో నిర్వహించే బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీతో పాటు రాష్ట్ర నలుమూలల నుండి 20 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరవుతారని తెలిపారు.కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ కోరారు.



## అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

**నియోజకవర్గ సమన్వయ కర్త రంగస్వామి ..**

**రోళ్ల, అక్టోబర్ 25 :** రొళ్ల మండలం రత్నగిరిగ్రామంలో ఈనెల 27న ఉదయం 10 గంటలకు డా.బిఅర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ బస్సు షెల్టర్ భూమి పూజ చేయడానికి మడకశిర శాసనసభ్యులు యమ్.యస్.రాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 20 మంది శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని కావున మండలంలోని కూటమి నాయకులు అనుబంధ సంఘల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని నియోజకవర్గ సమన్వయ కర్త రంగస్వామి తెలిపారు. అదేవిదంగా మడకశిర మండలం బేగర్లపల్లి దగ్గర బారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు రత్నగిరి పర్యటన అనంతరం బహిరంగ సభకు తరలివెల్లి విజయవంతం చేయాలని దళిత నాయకులు పిలుపునిచ్చారు.



## వైవిఆర్ ప్రాజెక్టు నీటిని చెరువులకు మళ్లించండి

**పరిటాల శ్రీరామ్‌కి కొడవాండ్లపల్లి పరిసర గ్రామాల రైతుల వినతి ..**

**ముదిగుబ్బ, అక్టోబర్ 25:** ముదిగుబ్బ మండల పరిధిలోని కొడవాండ్లపల్లి, పరిసర గ్రామాల రైతులు వైవిఆర్ ప్రాజెక్టు నీటిని కాలువల ద్వారా చెరువులకు మళ్లించాలని డిమాండ్ చేశారు. శనివారం టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, వైవిఆర్ ప్రాజెక్టు చైర్మన్ గోడి జయప్రకాష్ నాయుడు లకు రైతులు వినతి పత్రం అందజేశారు. రైతులు మాట్లాడుతూ "ప్రస్తుత వర్షాలతో పైతట్టు ప్రాంతాల నుంచి వచ్చిన నీటితో ప్రాజెక్టు నిండిపోయిందని, ఇరిగేషన్ శాఖ అధికారులు ముందుచూపు లేకుండా మండల రైతులు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ లకు తెలియపరచకుండా హడావిడిగా గేట్లుఎత్తి నీటిని వృథా చేశారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నీటిని కుడి, ఎడమ కాలువల ద్వారా సమీప గ్రామాల చెరువులు, కుంటలలోకి మళ్లించి ఉంటే భూగర్భ జలాలు పెరిగేవని అన్నారు. ప్రస్తుతం సాగు చేయబోయే రబీ పంటల సాగుకు అది ఎంతో మేలు చేకూరేదని" వారన్నారు. టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, ప్రాజెక్టు చైర్మన్ గోడి జయప్రకాష్ నాయుడు రైతుల సమస్యలను విని, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి విషయం తీసుకెళ్తామని తెలిపారు. "రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని నీటిని కాలువల ద్వారా చెరువులకు మళ్లించేందుకు చర్యలు తీసుకుంటాం" అని భరోసా ఇచ్చారు. రైతులు, చెరువు సంఘాలు ప్రాజెక్టు సంఘాల సభ్యులతో అధికారులు ముందుగానే ప్రణాళికలు వేసి ఉంటే ప్రాజెక్టు నీరు సమర్ధవంతంగా వినియోగించుకునే వీలుండేదని వారు పేర్కొన్నారు. "మా చెరువులు, కుంటలు నిండితే బోరు బావుల్లోను నీరుపెరిగి పంటలకు సమృద్ధిగా లభించేవని, రాబోయే వేసవిలో సైతం తాగు, సాగు నీటికి డోకా లేకుండా ఉండేదన్నారు. మండలంలో ఏడు వర్షాలు పడ్డ వాగులు, వంకలు, చెరువులు, చేద్దాములు పూర్తిస్థాయిలో నిండలేదని ప్రాజెక్టు నీరైనా కాలువల ద్వారా వదిలి ఉంటే నిండేవన్నారు. అధికారుల నిర్లక్ష్యంవల్ల మండల రైతన్నలు నిరాశ చెందారన్నారు. ఇప్పటికైనా వచ్చే నీటిని ప్రాజెక్టు కుడి ఎడమల కాలువల ద్వారా సాధ్యమైనన్ని గ్రామాల చెరువులకు నీటిని వదలాలని రైతులు కోరారు.




వినతిపత్రం అందిస్తున్న రైతులు

## నిడిగల్లు లక్ష్మి నరసింహ స్వామికి అభిషేకం

**దర్శించుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు..**

**అమరాపురం, అక్టోబర్ 25:** పావగడ నియోజకవర్గం నిడుగల్లులో వెలసిన పురాతన కాలం నాటి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి కార్తీక మాసం శనివారం సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రత్యేక అభిషేకం, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పూలతో అలంకరణ అర్చకులు హరీష్ బట్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమాలు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తాధులందరికీ అర్చకులు హరీష్ బట్టర్ మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అందజేశారు. పావగడ నుండి నిడుగల్లు క్షేత్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును కోరారు. దీనిపై ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ పావగడ ఎమ్మెల్యేతో మాట్లాడి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆయన వెంట టిడిపి నాయకులు ధర్మతేజ ఉన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సురేంద్రబాబుకు సన్మానం చేశారు. భక్తాదులకు అన్నదానం నిర్వహించారు.



నిడుగల్లు శ్రీ లక్ష్మీనరసింహస్వామికి పూలతో అలంకరణ



నిడుగల్లు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు. సురేంద్రబాబును సన్మానిస్తున్న దృశ్యం



భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

## గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**పత్యాపురం తండాకు రహదారి సౌకర్యం..**
**85 లక్షలతో బిటీ రోడ్డు ప్రారంభం..**
**మంత్రి సత్యకుమార్..**

**బత్తలపల్లి, అక్టోబర్ 25:** ఇచ్చిన హామీల మేరకు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని సాధించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం డి.చెర్లోపల్లి పంచాయతీ పరిధిలోని పత్యాపురం నుండి పత్యాపురం తండా వరకు నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డును మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ?స్వతంత్రం వచ్చినప్పటి నుంచి రహదారి సౌకర్యం లేని పత్యాపురం తండా ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాం. రూ. 85 లక్షలతో 1060 మీటర్ల రహదారిని పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తెచ్చాం, అని మంత్రి తెలిపారు.

ప్రజలకు ఉపయోగకరమైన రహదారులు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు అందించడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని, ధర్మవరం నియోజకవర్గంలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, సర్పంచ్ రమాదేవి, బిజెపి మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్, టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, డి చెర్లోపల్లి నారాయణస్వామి, ఉప సర్పంచ్ సత్యం, మాజీ సర్పంచ్ చంద్రశేఖర, అశోక్ కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీటీ రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి సతీష్ కుమార్ యాదవ్

## కార్తీక మాసం పరమ పవిత్రం

**భక్తి పారవశ్యంలో భక్తులు..**

**బత్తలపల్లి,అక్టోబర్ 25:** ?పరమ పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం ఆరంభం నుంచి భక్తులు పవిత్ర కార్యక్రమాలలో ఉత్సాహంగాపాలుపంచుకున్నారు. ?మండల కేంద్రంలోని శ్రీ లలితా త్రిపుర సుందర సమేత ఓంకారేశ్వరాలయం కార్తీక మాస శోభతో వెలిగిపోయింది. గంటాపురం అప్ప స్వామి గురు సన్నిధిలో,ప్రత్యేకంగా శ్రీ సీతారామాంజనేయ స్వామికి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి, శివనామ స్మరణ చేస్తూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ?అదే విధంగా, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పోట్లమర్రి ఆంజనేయ స్వామి ఆలయంలో కూడా కార్తీక మాస ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ?కార్తీక మాసం పుణ్య ఫలాలను అందించే మాసం కావడంతో, ఈ మాసం అంతా ఆలయాలలో ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



గంటాపురంలోని అప్పస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు
గంటాపురంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు

## ఎమ్మెల్యేల పర్యటన విజయవంతం చేద్దాం

**రోళ్ల, అక్టోబర్ 25 :** రొళ్ల మండలం రత్నగిరి గ్రామంలో ఈనెల 27న ఉదయం 10 గంటలకు డా.బిఅర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ, బస్సు షెల్టర్ నిర్మాణానికి భూమిపూజ చేయడానికి మడకశిర శాసనసభ్యులు యమ్.యస్.రాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 20 మంది శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్నారని టిడిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మడకశిర మండలం బేగర్లపల్లి వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారన్నారు. మండలంలోని సీనియర్ నాయకులు, అనుబంధ సంఘల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని దళిత నాయకులు మడకశిర నియోజకవర్గం ఎస్సీ ఎల్ ఉపాధ్యక్షులు వన్నప్పపాళ్యం కృష్ణమూర్తి, హులీకుంట పంచాయతీ అధ్యక్షుడు నారాయణప్ప, ఎస్సీ నాయకులు బాలకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ మూర్తి , స్కూల్కమిటీ చైర్మన్ నాగరాజు , నాయకులు నాగప్ప , చిక్కనరసప్ప తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సి సెల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి

## విరప సముద్రం రోడ్డు పరిశీలన

**అమరాపురం, అక్టోబర్ 25:** అమరాపురం నుంచి విరప సముద్రం మీదుగా కర్ణాటక బోర్డర్ వరకు గత వైయస్సార్ సి.పి. ప్రభుత్వం ఆయాములో 21 కోట్ల రూపాయలతో రెండు వరసల రోడ్డు నిర్మాణం చేపట్టారు. అప్పటిలో కాంట్రాక్టర్ రోడ్డుకు కంకర పరిచి వదిలేయడంతో నిర్మాణ పనులు పూర్తి కాకుండా రోడ్డు గుంతల మయం అయినది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు ఇంజనీర్లను పరిశీలన కోసం పంపించారు. ఆర్ అండ్ బి ఎస్. సి మురళీకృష్ణ, ఈ. ఈ. సంజీవయ్య, డి. ఈ. లక్ష్మీనారాయణ, జే.ఈ. నరసింహమూర్తి, అమరాపురం నుంచి కర్ణాటక బార్డర్ వరకు రోడ్డును పరిశీలించారు. గతంలో కాంట్రాక్టర్ ఎంతవరకు రోడ్డు పనులు చేశారు. ఎంత మేరకు నిధులు అవసరం ఉందో తదితర వివరాలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళతామని ఆర్ అండ్ బి ఇంజనీర్ ఎస్సై. మురళీకృష్ణ తెలిపారు. సాధ్యమైనంత త్వరగా రోడ్డుపనులను ప్రారంభించాలని స్థానిక నాయకులు మండల కన్వీనర్ కృష్ణమూర్తి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్ మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప వి రప సముద్రం, మంజునాథ్, మద్దనకుంట, రఘు, వలస నాగరాజు అధికారులను కోరారు.



రోడ్డును పరిశీలిస్తున్న ఆర్ అండ్ బి ఇంజనీర్లు



రోడ్డును పరిశీలిస్తున్న మండల కన్వీనర్ కృష్ణమూర్తి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్

## తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

**తహసిల్దార్ సుబ్బారావు..**

**అగళి,అక్టోబర్ 25 :** మంతా తుఫాను కారణంగా రాబోవు మూడు నాలుగు రోజులపాటు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ సుబ్బారావు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రాత్రికి బలపడనుంది.దీని ప్రభావంతో ఈరోజు రేపు మీ ప్రాంతాలలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడం అయినది. కావున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనారోగ్యంతో ఉన్న కుటుంబ సభ్యుల పట్ల ముందు జాగ్రత్తగా ఉండాలన్నారు.గర్భిణీ మహిళల పరిస్థితిని సంబంధిత ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా పశువులు గొర్రెలు మేకల కాపరులు వ్యవసాయ పనులు చేసే రైతులు రైతు కూలీలు చెట్ల కింద విద్యుత్ స్తంభాల వద్ద అలాగే మీరు ఉన్న చెరువులు కాలువల దగ్గరికి వెళ్ళకూడదు అని ఇతర ప్రమాదకర ప్రదేశాలలో ఉండకూడదు అని ఓ ప్రకటన ద్వారా సూచించారు,వర్షాలు కురిసే వేళ పాత మట్టి మిద్దెలు అలాంటి వాటిలో నివాసము ఉండకుండా సురక్షితమైన ప్రభుత్వ భవనాలలో ఉండాలని అన్నారు. ఇలాంటి అసాధారణ అత్యవసర పరిస్థితులలో ఉన్న తహసిల్దార్ కార్యాలయ కంట్రోల్ రూమ్ 7013295257, 9948808499, నెంబర్లకు సంబంధిత రెవిన్యూ అధికారులకు సమాచారమదించాలని అన్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా సంబంధిత మండల స్థాయి గ్రామ అధికారులు అప్రమత్తంగా ఉండి తక్షణమే స్పందించాలని ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ స్విచ్ ఆఫ్ చేయకుండా ఉంచుకోవాలని తాసిల్దార్ సుబ్బారావు తెలిపారు



## ముందు తరాల కోసమే పోరాటం

**వైసిపి మండల కన్వీనర్ జయరామిరెడ్డి**

**బత్తలపల్లి, అక్టోబర్ 25:** పేద, మధ్యతరగతి విద్యార్థుల వైద్య విద్య భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మండల వైఎస్సార్సీపీ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. జగనన్న ప్రభుత్వం కల్పించిన వైద్య విద్యా సౌకర్యాలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తోందని మండల వైసీపీ కన్వీనర్ జయరామిరెడ్డి తీవ్రంగా విమర్శించారు.?వైద్య రంగాన్ని వ్యాపారంగా మార్చవద్దని, పేదల పిల్లలకు వైద్య విద్యను దూరం చేయవద్దని శనివారం మండలంలోని గుమ్మలకుంట గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పోరాటం కేవలం నేటి విద్యార్థుల కోసమే కాదని, ముందు తరాల వైద్య విద్య హక్కును కాపాడటం కోసమేనని అన్నారు.?ఈ సందర్భంగా మండల వైసీపీ కన్వీనర్ జయరామిరెడ్డి, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వమే నిర్వహిస్తుందని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి రాగానే మెడికల్ కళాశాలలను పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్) పేరుతో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం దారుణమన్నారు. ఇది రాష్ట్ర ప్రజానీకాన్ని, మెడికల్ విద్యార్థులను మోసం చేయడమేనని వారు మండిపడ్డారు.?పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదని ప్రభుత్వం చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని, కూటమి ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీతో కుమ్మక్కై ప్రభుత్వ సంస్థలన్నింటినీ ప్రైవేటీకరణ చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించే నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.?ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు చిన్న శివారెడ్డి, అశోక్ రెడ్డి, వెంకటరెడ్డి, రామంజి, నల్లబోయినపల్లి నారాయణస్వామి, వరిమడుగు శివారెడ్డి గుమ్మలకుంట గ్రామస్తులు పాల్గొన్నారు.



గుమ్మలకుంటలో సంతకాల సేకరణ చేపట్టిన వైసిపి నాయకులు

# నీట మునిగిన వరి పంట పరిశీలన

## మండల వ్యవసాధికారి వరప్రసాద్..

**కోసిగి. అక్టోబర్ 25 :**
కోసిగి మండలంలోని సాతనూరు, తుమ్మిగనూరు గ్రామాలలో నీట మునిగిన వరి పంటలను మండల వ్యవసాధికారి వరప్రసాద్, మధు హనుమంత నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాధికారి వరప్రసాద్ మాట్లాడుతూ రైతులు వరిమళ్ళలో నీరు నిల్వకుండగా కాలువల ద్వారా బయటికి వెళ్లే మార్గం చేసుకోవాలిని, వరి పైరు కింద పడే అవకాశం ఉన్నచోట పనులుగా కట్టినట్లయితే పైరు కిందపడి నీటిలో తడవకుండా చూసుకోవడమే కాకుండా మెషిన్ తో కోత కూడా సరిగా చేసుకోవచ్చని బిపిటి 5204 రకము కోత దశలో ఉన్నట్లయితే ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు మొలక రాకుండా మరియు రంగు మారకుండా ఉండటానికి లీటర్ నీటికి 1 మిల్లీలీటర్ ప్రొపీ కొనజోల్ లేదా లీటర్ నీటికి ఒక గ్రాము కార్బెండజీము తెగులు మందును పిచికారి చేయాలని తెలిపారు. పర్యటించిన తుమ్మిగనూరు మరియు సాతనూరు గ్రామాలలో 90 ఎకరాల వరి పైరు నీట మునిగినట్లు ప్రాథమిక నివేదిక ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రభుత్వ మద్దతు ధరతో పత్తి కొనుగోలు జరుగుతుందని కార్పొరేషన్ కి పత్తి అమ్మాలనుకునే రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించినట్లయితే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అలాగే ఎక్కడైనా పంట నష్టం వాటినట్లయితే సంబంధిత రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.



నీట మునిగిన పంటలను పరిశీలిస్తున్న మండల వ్యవసాధికారి వరప్రసాద్

# ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవచూపండి

## పెద్దకడబూరు సదస్సుకు హాజరు కండి .. సీపీఎం నాయకులు తిక్కన్న, జయరాజు..

**పెద్దకడబూరు, అక్టోబర్ 25 :**
పెద్దకడబూరు గ్రామంలోని సొసైటీ ఆవరణలో ఈ నెల 27వ తేదీ సీపీఎం ఆధ్వర్యంలో జరిగే సదస్సును ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు తిక్కన్న, జయరాజు పిలుపునిచ్చారు. శనివారం మంత్రాలయం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, మాధవరం గ్రామంలో టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి, మంచాల సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, మంత్రాలయం మండల టీడీపీ అధ్యక్షులు గోపాలరెడ్డిలను కలిసి సదస్సుకు హాజరు కావాలని కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దకడబూరు, మంత్రాలయం మండలాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, తక్షణమే వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ మండలాలకు సాగునీరు, త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించి తక్షణమే ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆర్డీఎస్ కుడి కాలువ పనులను వెంటనే చేపట్టాలని, అలాగే పులికనుమ ప్రాజెక్టు ద్వారా పెద్దకడబూరు మండలానికి సాగునీరు, తాగునీరు అందించాలన్నారు. గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మాధవరం లిఫ్టుకు, సూగూరు లిఫ్టుకు బసలదొడ్డి లిఫ్ట్ ద్వారా సాగునీరు, తాగునీరు అందించాలని తెలిపారు. అదేవిధంగా మంత్రాలయం మండలంలో చిలకలడోణ, కల్లుదేవకుంట గ్రామాలకు పాత పైప్ లైన్లు తొలగించి కొత్త పైపులను వేసి తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే మంత్రాలయంలో ఎస్ఎస్ ట్యాంకును ఏర్పాటు చేసి మంత్రాలయం మండల ప్రజలకు తాగునీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు అంజి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి కరపత్రం అందజేస్తున్న సీపీఎం నేతలు



మంచాల సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డికి కరపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు



మాట్లాడుతున్న తహసీల్దార్ గీతా ప్రియదర్శిని

# భారీ వర్ష సూచనతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## తహసీల్దార్ గీతా ప్రియదర్శిని ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 25 :**
భారీ వర్ష సూచన నేపథ్యంలో పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ గీతా ప్రియదర్శిని సూచించారు. శనివారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ లో తహసీల్దార్ పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు భారీ వర్ష సూచనతో జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఆయా గ్రామాలలో మట్టి మిద్దెలలో నివాసం ఉన్న కుటుంబాలు అతి జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. తుఫాను మొదలైతే మట్టి మిద్దెలు ఉన్న ఇళ్లలో ఉండడం మంచిది కాదని తెలిపారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు ఎదురైతే మండల తహసీల్దార్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కోరారు.



పత్తి బేళ్లు

# చిరు వ్యాపారులకు వైకాపా అండ

## వివర్స్ కాలనీ మైదాణంలోని షెడ్ల తొలగింపు . బాధితులకు బుట్టా రేణుక పరామర్శ..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 25 :**
ఎమ్మిగనూరు పట్టణంలోని వివర్స్ కాలనీ మైదానంలో వైడబ్ల్యుసిఎస్ సొసైటీ ఏర్పాటు చేసిన వ్యాపార షెడ్లను మున్సిపల్ అధికారులు రాత్రి వేళ ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తొలగించడం పట్ల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు కోర్టు ఉత్తర్వులున్నాయని చెబుతున్నప్పటికీ, ఆ ఉత్తర్వుల ప్రకారం చట్టబద్ధంగా ముందుగా వ్యాపారులకు నోటీసులు ఇవ్వడం, వారికి సరైన సమయం ఇవ్వడం, వారి సమక్షంలోనే చర్యలు తీసుకోవడం తప్పనిసరిగా ఉండాలని రేణుక గారు సూచించారు. కానీ, ఆ విధంగా కాకుండా రాత్రికి రాత్రే షెడ్లను తొలగించడం వల్ల అనేక పేద మరియు మధ్యతరగతి చిరు వ్యాపారులు తీవ్రమైన ఆర్థిక నష్టానికి గురయ్యారని, వారిలో అనేక కుటుంబాలు ఇప్పుడు రోడ్డున పడ్డ పరిస్థితి ఉందని తెలిపారు.



బాధితులను పరామర్శిస్తున్న బుట్టా రేణుక



బాధితులను పరామర్శిస్తున్న బుట్టా రేణుక



శ్రీ ఉరుకుంద ఈరన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

# దేవాలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

**కౌతాళం, అక్టోబర్ 25:**
కార్తీక మాసం సందర్భంగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి శనివారం పలు దేవాలయాలను దర్శించుకున్నారు. పాండవగల్లు గ్రామంలో వెలసిన ఆంజినేయ్య స్వామి దేవాలయం, కౌతాళం మండలంలోని శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం , శ్రీ బుడుమల్లదొడ్డి, ఎరిగేరి పులిగట్టు ఆంజినేయ్య స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అయన కెంట నియోజకవర్గం డాక్టర్ల విభాగం అధ్యక్షులు ధశరధరెడ్డి ఉన్నారు. వీరికి ఆలయ అర్చకులు దేవస్థానం సంప్రదాయ ప్రకారంలో సన్మానం చేసి ప్రసాదాలను అందజేసి ఆశీర్వాదించారు.



ఎరిగేరి పులిగట్టు ఆంజనేయస్వామి దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి



శ్రీ బుడుములదొడ్డి ఆంజనేయస్వామిని దర్శించుకున్న మంత్రాలయం ఎమ్మెల్యే వై బాల నాగ రెడ్డి దశరథరెడ్డి.
ఎమ్మెల్యే వై బాల నాగ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

# కోసిగి మార్కెట్ యార్డ్ పరిధిలో 29న పత్తి కొనుగోలు

**పెద్దకడబూరు, అక్టోబర్ 25 :**
కోసిగిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పత్తి పంటను ఈ నెల 29న కొనుగోలు చేస్తామని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చింతలగేని నర్సిరెడ్డి, కార్యదర్శి ఆకుల రవికుమార్, సూపర్ వైజర్ రాఘవేంద్ర శనివారం తెలిపారు. రైతులు గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో కపాస్ కిసాన్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని ముఖ్య స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. ఎప్పుడు బుకింగ్ తేదీ చేసుకుంటారో అప్పుడు పత్తి తీసుకొని రావాలన్నారు. బుకింగ్ చేసుకున్న తేది కాకుండా మరుసటి రోజు తెచ్చిన పత్తిని సీసీఐ కొనుగోలు చేయదని తెలిపారు. కాబట్టి రైతులు జాగ్రత్త వహించి తమ పత్తి పంటను ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించుకోవాలని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ చేసుకున్న రైతులు తమ పత్తి పంటను మంత్రాలయంలోని రాఘవేంద్ర జిన్నింగ్ , ప్రెస్సింగ్ కాటన్ మిల్లు వద్దకు తీసుకొని రావాలని కోరారు.

# దాచేపల్లిలో బస్సు ప్రమాదం

**దాచేపల్లి, అక్టోబర్ 25 :**
తెలంగాణ ఆర్టీసీకి చెందిన బస్సు దాచేపల్లిలో లారీని ఢీకొట్టింది. ఘటనలో బస్సు ముందు భాగం నుజ్జునజ్జు అవగా ఎనిమిది మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన జరిగే సమయంలో బస్సులో 45 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు డ్రైవర్ పొరపాటు వల్లే ప్రమాదం జరిగినట్లుగా ప్రత్యక్ష సాక్షులు తెలిపారు..

# కేంద్ర ప్రభుత్వ మద్దతు ధరతో రైతులకు భరోసా

## ఆదోనిలో సిసిఐ కొనుగోలు కేంద్రం.. ఎమ్మెల్యే పార్థసారథి..

**ఆదోని అక్టోబర్ 25:**
కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో "ది కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ద్వారా 2025-26 పత్తి సీజన్ ప్రారంభమవుతుందని, రైతు సోదరులు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కంటే తక్కువకు తమ పత్తిని అమ్మకూడదని ఎమ్మెల్యే పార్థసారథి విజ్ఞప్తి చేశారు. రైతులు సి.సి.ఐ. ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దే పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. రైతులు తమ పత్తిని కపాస్ కిసాన్ యాప్ ద్వారా ముందుగా నమోదు చేసుకుని స్లాట్ బుక్ చేసుకోవాలని, ఇప్పటికే ఈ-క్రాప్ లో నమోదు చేసుకున్న వారు తమ ఆధార్, పట్టాదారు పాస్ బుక్ ప్రతులతో సమీప రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చేటప్పుడు శుభ్రమైన, తేమశాతం 8 నుండి 12 శాతం మధ్యలో ఉన్న నాణ్యమైన పత్తిని మాత్రమే తీసుకురావాలని అన్నారు, ప్లాస్టిక్ సంచుల్లో పత్తిని తీసుకురావడం మానుకోవాలని సూచించారు. సి.సి.ఐ. కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి అమ్మకం జరిగితే రైతులకు పారదర్శకమైన ధర, నేరుగా బ్యాంక్ ఖాతాల్లో చెల్లింపులు జరగడం జరుగుతుందని తెలిపారు. రైతు సోదరులు మధ్యవర్తులు లేదా దళారులను ఆశ్రయించకుండా నేరుగా సి.సి.ఐ. కేంద్రాలకే పత్తిని విక్రయించాలని ఆయన కోరారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పత్తి ఉత్పత్తిదారులకు సరైన ధర అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ, సి.సి.ఐ. కమర్షియల్ ఆఫీసర్ శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ సెక్రటరీ గోవిందు మరియు ఇతర సిబ్బంది ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారిని క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలసి, ఆదోనిలో అక్టోబర్ 27వ తేదీ సోమవారం నుండి ప్రారంభమవుతున్న సి.సి.ఐ. కొనుగోలు కార్యక్రమానికి ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. రైతులకు మద్దతు ధరపై అవగాహన కల్పించాలంటూ ఎమ్మెల్యే మార్కెట్ యార్డ్ సిబ్బందికి సూచించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి

# అధ్వానంగా కోచింగ్ సెంటర్లు

## పిల్లలకు సరైన వసతులు కల్పించడంలో విఫలం..


**ఎమ్మిగనూరు, అక్టోబర్ 25 :**
ఎమ్మిగనూరు పట్టణంలో విక్టరీ, నవోదయ కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు వేలకు వేలు ఫీజులు వసూలు చేసి విద్యార్థులకు సరైన వసతులు కల్పించకుండా, వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు ఆయా గ్రామాల పాఠశాలలో విద్యార్థులకు హాజరు వేయించుకుంటూ ప్రభుత్వం కల్పిస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వీర్యం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులుకు విషయం తెలిసినా చోద్యం చూడడం గమనార్హం. కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు బాల, బాలికలను అందరికీ కలిపి ఒకే గదిలో పాఠాలు బోధిస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే కోచింగ్ సెంటర్‌లో ఇలాగే ఉంటుంది మీకు ఇష్టం వచ్చిన చోట ఫిర్యాదు చేసుకోవచ్చని నిర్వాహకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. అలాగని పిల్లలకు సరైన సదుపాయాలు కల్పిస్తున్నారా అంటే అది లేదు. పూరి గుడిసెలు, షెడ్లలో తరగతులు నిర్వహిస్తున్నారు . వర్షం వస్తే పిల్లలకు కనీసం కూర్చోవడానికి కూడా చోటు లేకుండా, తరగతి గదులు మొత్తం జలమయమవుతున్నాయి. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకువెళ్లినా కోచింగ్ సెంటర్ల నిర్వహణ తీరు మారడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్య అధికారులు ఆయా కోచింగ్ సెంటర్ల పైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు



కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు



రేకుల షెడ్‌లో నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్



రేకుల షెడ్‌లో నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్



అంకంపల్లి పంప్ హౌస్ వద్ద మోటార్లకు పూజలు నిర్వహించి ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు, హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులు.

# శీర్పి, బెళుగుప్ప చెరువులకు నీరు విడుదల

### అంకంపల్లి పంపు హౌస్, లిఫ్ట్ 9,10 నుండి విడుదల.. పూజలు చేసిన టీడీపీ నాయకులు, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు... మంత్రి పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు...

**బెళుగుప్ప అక్టోబర్ 25:**

శీర్పి, బెళుగుప్ప చెరువులకు నీరు విడుదల చేశారు. అంకంపల్లి పంపు హౌస్, లిఫ్ట్ 9,10 నుండి నీరు విడుదల చేశారు. రెండు రోజుల క్రితం బెళుగుప్ప టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున కుమారుడి వివాహ నిశ్చితార్థానికి బెళుగుప్పకు విచ్చేసిన మంత్రి పయ్యావుల కేశవ్ తిరుగు ప్రయాణంలో శీర్పి గ్రామ సమీపంలో సంబంధిత హెచ్ఎంఎస్ఎస్ అధికారులతో ఆయన కాలువలను పరిశీలించి వెంటనే శీర్పి, బెళుగుప్ప చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. అదే తడువుగా శనివారం సంబంధిత హెచ్ఎంఎస్ఎస్ అధికారులు, టీడీపీ నాయకులు అంకంపల్లి గ్రామ సమీపంలోని పంప్ హౌస్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి 9,10 లిఫ్ట్ ల నుంచి, మోటార్లు ప్రారంభించి శీర్పి, బెళుగుప్ప చెరువులకు నీరు అందించే కాలువలకు నీటిని విడుదల చేశారు. నీటిని విడుదల చేయడంతో వివిధ గ్రామాలకు చెందిన రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మంత్రి పయ్యావుల కేశవ్ కు రుణపడి ఉంటామని "జై పయ్యావుల" అంటూ నినాదాలు చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఒక పంపు నుంచి కాలువలకు 300 క్యూసెక్ ల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, మండల కన్వీనర్ నరసాపురం ప్రసాద్, తెలుగు యువత జిల్లా నాయకులు పవన్ కుమార్, సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు ఈఈ శ్రీనివాస్ నాయక్, డిఈ రమణ, ఏఈ లు సుదర్శన్, సర్వరాజు, నాయకులు నరేంద్ర చౌదరి, మాజీ ఎంపీటీసీ శంకర, వెంకటాద్రిపల్లి సునీల్, పురుషోత్తం, శీన,ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు..



ఒక మోటార్ పంపు నుంచి కాలువకు నీరు విడుదల అవుతున్న దృశ్యం



మంత్రి పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు, రైతులు

## గూగుల్ రాక లోకేష్ పనితీరుకు నిదర్శనం

### మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి..



**అట్లూరు, అక్టోబర్ 25:**

ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ రావడం నారా లోకేష్ పని తీరుకు నిదర్శనమని అట్లూరు మండల క్రియాశీల నాయకులు ఆరవ శ్రీనివాసులు రెడ్డి అన్నారు. బద్వేల్ పట్టణం ఎన్జీవో కాలనీలో శ్రీనివాసులు రెడ్డి ఇంటి వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం, నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం ఒక యజ్ఞంలా నిరంతరం పనిచేస్తున్నారన్నారు. లోకేష్ లాంటి నేత నిరంతర కృషి వల్ల రాష్ట్రం త్వరలోనే దేశంలోని ఉన్నతశ్రేణి ఐటీ హబ్ మారనుందన్నారు. సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంలో, ఐటీ ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో ఏపీకి గూగుల్, టీసీఎస్, ఎసెంచర్ వంటి ప్రపంచస్థాయి కంపెనీలన్నీ క్యూ కడుతున్నాయని అరవ శ్రీనివాసులు రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

# వైసిపి కోటి సంతకాల సేకరణ పోస్టల్ విడుదల

### సంతకాల సేకరణ.. వైసీపీ నాయకులు..

**యాడికి, అక్టోబర్ 25 :**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ సీపీ ప్రజా ఉద్యమం నిర్వహించాలన్న పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తాడిపత్రి నియోజవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచన మేరకు శనివారం యాడికి మండల కేంద్రలోని వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పోస్టర్ విడుదల చేసిన నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రటరీ వెన్నపూస వెంకటరామిరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు బొంబాయి రమేష్ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, మండల కన్వీనర్ సంజీవ రాయుడు, నాయకులు బాల రమేష్ బాబు. బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటికరణ చేయడం వలన వైద్య విద్యార్థులు చదువుకు మరియు సామాన్య ప్రజలు వైద్యం అందక ఇబ్బందులు పడే పరిస్థులు వస్తాయి కావున మెడికల్ కాలేజీల ప్రైవేటికరణ వ్యతిరేకిస్తూ ఈ నెల 28వ తారీకు తాడిపత్రి పట్టణంలో ర్యాలీ నిర్వహించి సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేస్తూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించే కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మరియు చంద్రబాబు నాయుడు తనకు బాగా అలవాటు అయినా మాట అది ఏమిటంటే తాను చేయన్ని అభివృద్ధిని తనే చేశాను అంటూ ప్రతి సారి డప్పు కొటవడం తప్ప అయన చేసిన అభివృద్ధి ఏమిలేదని తెలుపుతూ జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో మొత్తం 17 మెడికల్ కాలేజీల నిర్మించారు వాటిని ఈరోజు చంద్రబాబు నాయుడు గారు పీపీపీ పద్దతిలో ప్రైవేటికరణ చేయడం చాలా ప్రజా ద్రోహ చర్య అని కావున ఈరోజు రాష్ట్ర కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రతిఒక్కరు ఏడ్డాగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రటరీ వెన్నపూస వెంకటరామిరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు బొంబాయి రమేష్ నాయుడు,జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, మండల కన్వీనర్ సంజీవ రాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్,మండల నాయకులు. బాల రమేష్ బాబు. బ్రహ్మానంద రెడ్డి, కొమ్మ ప్రసాద్ రెడ్డి,రుక్మానంద రెడ్డి,చందన వెంకటరామి రెడ్డి,కేశవ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, మోపిరెడ్డి,నారాయణ రెడ్డి, పద్మనాభ రెడ్డి, రంగస్వామి, గుంత తిరుపతి,చిట్టెం రెడ్డి బాల రెడ్డి, చిక్కేపల్లి ఆశోక్ రెడ్డి రెడ్డి. గుడిపాడు చలమారెడ్డి. నిట్టూరు జయకృష్ణ, వడ్డే రామాంజి. ఉప్పలపాడు దేవనాత్ రెడ్డి. కమలపాడు భాస్కర్ రెడ్డి. .పుప్పాల దేవేంద్ర. మల్లికార్జున.రోసిరెడ్డి లక్ష్మిరెడ్డి. సుదర్శన్ , కొండారెడ్డి. కమలపాడు రంగా. మారుతి ప్రసాద్. రామకృష్ణ నారాయణరెడ్డి.ప్రసాద్ రెడ్డి. వేమలపాడు సాంబశివుడు రసూల్. వడ్డే మల్లికార్జున కృష్ణారెడ్డి. జయ రామి రెడ్డి మోపిరెడ్డి. వాసుదేవ రెడ్డి. లక్ష్మీనారాయణ. జేయుడు. చంద్రశేఖర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంతకాలు చేస్తున్న నాయకులు కార్యకర్తలు



కోటి సంతకాల సేకరణ పోస్టర్ విడుదల చేస్తున్న వైసీపీ నాయకులు

# హైస్కూల్ స్థాయి నుంచే ఆటలపై మక్కువ పెంచుకోవాలి

### ఉత్సాహంగా స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీలు ఎంఈఓ-2 హరికృష్ణ, హెచ్ఎం వెంకటప్రసాద్...

**బెళుగుప్ప, అక్టోబర్ 25:**

విద్యార్థులు హైస్కూల్ స్థాయి నుంచే ఆటలపై మక్కువ పెంచుకుంటే మెదడు పదునవుతుందని ఎంఈఓ- 2 హరికృష్ణ,హెచ్ఎం వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శనివారం బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14, అండర్-17 బాల,బాలికల చెస్, యోగ, షటిల్ బ్యాడ్మింటన్ మండల స్థాయి పోటీల ఎంపికలు ఉత్సాహంగా జరిగాయి.ఈ పోటీల లో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన అంకంపల్లి, రామసాగరం, దుద్దేకుంట, బెళుగుప్ప, వెంకటాద్రి పల్లి, ప్రైవేట్ పాఠశాల సన్ రైజ్ స్కూల్ నుండి సుమారు 70 మంది బాల,బాలికలు పాల్గొన్నారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక త్వరలో జరిగే కళ్యాణదుర్గం డివిజనల్ పోటీలలో పాల్గొంటారని మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్,పిడి గోపాల్ రెడ్డి తెలిపారు. అండర్ 17 బాలుర షటిల్ బాడ్మింటన్‌కు కే మనోహర్, చరణ్, యశ్వంత్, చరణ్,తేజ.

అండర్- 14 బాలుర బ్యాడ్మింటన్ కు ఎంపికైన వారు,టిప్పుతేజ, సందీప్, రోహిత్, స్కంద కుమార్, వరుణ్ కుమార్ అండర్ - 17 బాలికల బ్యాడ్మింటన్ కు ఎంపికైన వారు,రూప, అనుశ్రీ, అమృత,అండర్- 14 బాలికల బ్యాడ్మింటన్ కు ఎంపికైన వారు తనుశ్రీ, హిమబిందు, కుసుమాంజలి,అండర్- 17 చెస్ బాలుర విభాగంలో ఎంపికైన వారు బి.లిఖిత్ కుమార్, అస్లాం భాష, యశ్వంత్, వంశి, సాయిరాం నాయక్,అండర్- 14 చెస్ బాలుర విభాగంలో ఎంపికైన వారు నందకిషోర్, ఆదర్శ రెడ్డి, యశ్వంత్ ,సంతోష్, మణికంఠ, అండర్- 17 చెస్ బాలికల విభాగంలో లక్ష్మీదేవి, అండర్- 14 చెస్ బాలికల విభాగంలో సుజన్య ఎంపికయ్యారు. ఈ మండల స్థాయి పోటీలలో పాల్గొని ఎంపికైన వారు త్వరలో జరిగే 11 మండలాల మధ్య జరిగే కళ్యాణదుర్గం డివిజనల్ పోటీలకు అర్హత సాధించారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రుద్రయ్య,సన్ రైస్ స్కూల్ కరస్పాండెంట్ మారెన్న, మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పీడీ గోపాల్ రెడ్డి, ఇతర పాఠశాలల నుండి వ్యాయామ ఉపాధ్యాయులు కోటప్ప, రాఘవేంద్ర ,రాధాకృష్ణ, మల్లోబన్న, ఉపాధ్యాయులు గోవిందరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ -2 హరికృష్ణ



మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి కళ్యాణదుర్గం డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపికైన చెస్,యోగ, షటిల్ బ్యాడ్మింటన్ బాలబాలికల క్రీడాకారులతో ఎంఈఓ -2 హరికృష్ణ, హెచ్ఎం వెంకటప్రసాద్ పిడి గోపాల్ రెడ్డి, ఇతర పీడీలు

# ఆరోగ్యశ్రీ వైద్య సేవలు వెంటనే పునరుద్ధరించాలి

### సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామకృష్ణ..

**పెద్దపప్పూరు, అక్టోబర్ 25:**

ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిచిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆరోగ్యశ్రీ వైద్య సేవలు వెంటనే పునరుద్ధరించాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామకృష్ణ కోరారు. పెద్దపప్పూరు సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఐ పెద్దపప్పూరు మండల కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించి, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలను పునరుద్ధరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.3 వేల కోట్లకు పైగా ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించనందున గత 14 రోజులుగా రాష్ట్రంలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వైద్యసేవలు నిలిచిపోయాయన్నారు. ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రుల వారు తమకు రావలసిన బకాయిల చెల్లింపులు కోరుతూ ఆందోళన చేపట్టారన్నారు. పెండింగ్ బకాయిలు చెల్లించాలంటూ ఆసుపత్రుల యాజమాన్యాలు గత ఆరు నెలలలో రెండుసార్లు సమ్మె చేపట్టినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. అనారోగ్యంతో వెళ్లిన వారికి ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సేవలు అందించలేమని, డబ్బు చెల్లిస్తేనే వైద్యం అందిస్తామని నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు చెబుతూ, ఆరోగ్యశ్రీ వైద్య సేవల కింద ఎవరినీ అసుపత్రులలో చేర్చుకోవడం లేదు. దీంతో గుండె, కిడ్నీ, కేన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పరిస్థితి దినదినగండంగా మారిందన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడం వలన పేద, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులు పెనుభారమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బంది, వైద్య పరికరాల కొరత కారణంగా ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందడం లేదన్నారు. ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించి, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలు తక్షణ పునరుద్ధరణకు తగు చర్యలు చేపట్టాలన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ నాయకులు ఈశ్వరయ్య, రంగా ,హుస్సేన్ వలి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామకృష్ణ

## తాడిపత్రితో పత్తి కొనుగోలు కేంద్రం

### ఏవో మహబూబ్ బాషా..

**యాడికి. అక్టోబర్ 25 :**



భారతీయ పత్తి సంస్థ ద్వారా తాడిపత్రిలో మద్దతు ధరకు పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది అని వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. పింజ పొడవును బట్టి 29.50 - 30.50 ఎంఎం ఉన్నది కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.8,110, పింజ పొడవు 29.01- 29.49 ఎంఎం ఉన్నది క్వింటాలు రూ.8060, పింజ పొడవు 27.50- 28.50 ఎంఎం ఉన్నది కనీస మద్దతు ధర క్వింటాలు రూ.8,010, తేమ 8 శాతం లేక అంత కంటే తక్కువ నుండి 12 శాతం వరకు మాత్రమే ఉండాలన్నారు. 8 నుండి 12 శాతం వరకు పెరిగిన ప్రతి ఒక శాతానికి 1 శాతం చొప్పున మద్దతు ధర తగ్గిస్తారన్నారు. 12 శాతం కంటే ఎక్కువ తేమ ఉన్న పత్తిని సిసిఐ చేస్తారన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రంలో పత్తిని అమ్మి మద్దతు ధర పొందవచ్చన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందన్నారు. కొనుగోలు కేంద్రంలో పత్తి అమ్మదలచుకున్న రైతులు ముందుగా మీ మొబైల్లో kapas kisan app ను డౌన్లోడ్ చేసుకొని వివరాలు నమోదు చేసి స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం సమీప రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా తెలిపారు.

# ఉపాధి నిధుల స్వాహాపై ఫిర్యాదు


### డబ్బు డ్రా చేసినా ఇవ్వని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి .. చెల్లని చెక్ ఇచ్చారంటున్న బాధితుడు అశోక్..

**బెళుగుప్ప, అక్టోబర్ 25:**

ఉపాధి హామీ పనులలో భాగంగా ఇంకుడు గుంతలు తీసిన పనులకు రావాల్సిన 77 వేల రూపాయలు ఇవ్వకుండా గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి వాడుకొని కాలయాపన చేస్తున్నారని ఎర్రగుడి గ్రామానికి చెందిన హరిజన అశోక్ శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ బెళుగుప్ప మండలం ఎర్రగుడి గ్రామానికి హరిజన అశోక్ అనే నేను 2019 లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సుమారు 25 ఇంకుడు గుంతల పనులను చేశానని, ఆ పనులకు సంబంధించిన బిల్లులు 2022 ఫిబ్రవరిలోనే గ్రామపంచాయతీ హెచ్ డి యఫ్ సి అకౌంట్ కు జమ అయినట్లు ఎఫ్టిఓ ల ద్వారా తెలిసిందన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో అనేకమార్లు గ్రామ సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, అప్పటి పంచాయతీ కార్యదర్శి శంకర్ తమకు డ్రా చేసిన 77 వేల రూపాయల డబ్బులు ఇవ్వాలని పలుమార్లు అడిగినా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. సంబంధిత ఎంపీడీవో అధికారులకు తెలిపిన ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. చివరికి సగం డబ్బులు 23.10.2024 తేదీన 29,956 రూపాయల హెచ్ డి యఫ్ సి బ్యాంక్ చెక్కును తనకు ఇచ్చారని అయితే తనకు పూర్తి డబ్బు కావాలన్నానని తెలిపాడు.వారు ఇచ్చిన చెక్కును హెచ్ డి యఫ్ సి బ్యాంకుకు వెళ్లి విచారించగా పంచాయతీకి సంబంధించిన బ్యాంక్ ఖాతాలో కేవలం 200 రూపాయలు మాత్రమే ఉన్నాయని( చెక్ బౌన్స్) బ్యాంక్ అధికారులు తెలిపారన్నారు. తన ఆర్థిక పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉందని, కుటుంబాన్ని పోషించలేకపోతున్నానని, చేసేది లేక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించానని తనకు రావాల్సిన డబ్బులు సర్పంచ్, గ్రామ కార్యదర్శి నుంచి ఇప్పించి తమకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానన్నారు. గ్రామానికి చెందిన ప్రథమ పౌరుడు, సంబంధిత అధికారి ఇలా చేసిన ప్రభుత్వ పనులకు డబ్బులు ఇవ్వకుండా సామాన్య ప్రజలను మోసం చేస్తే ఎలా అని పలువురు విమర్శిస్తున్నారు. వీరిపై సంబంధిత శాఖ అధికారులు, ఇతర పనులలో అవినీతి అక్రమాలు చేశారో పరిశీలించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు..



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ఎర్రగుడి హరిజన అశోక్




ఎర్రగుడి హరిజన అశోక్‌కు ఇచ్చిన చెల్లని చెక్కు

# పెన్నానది పొర్లుకట్టల నిర్మాణం వేగవంతం

## నాణ్యతా ప్రమాణాలు పాటించండి అధికారులు ప్రజలకు అందుబాటులో వుండాలి ..
### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. .

**నెల్లూరు, అక్టోబర్ 25:**
తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అందుబాటులో వుంటూ తీర ప్రాంత లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. సోమశిల జలాశయం నుంచి పెన్నానది లోనికి దాదాపు 1 లక్ష క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్న సందర్భంగా ఆమె ఇందుకూరు పేట మండలం నిడిముసలి గ్రామం వద్ద పెన్నానది పొర్లుకట్ట పటిష్టతను పరిశీలించారు.వర్షం పడుతున్నా లెక్క చేయకుండా గ్రామస్థులతో కలిసి కాలినడకన పెన్నా పొర్లుకట్ట వద్దకు చేరుకున్నారు. 2021 లో పొర్లు కట్టకు గండి పడి నిడుముసలి, కుడితి పాళెం, గంగపట్నం, రాముడు పాళెం, ముదివర్తి పాళెం గ్రామాలు జల దిగ్బంధనంలో చిక్కుకొని ప్రజలు అష్ట కష్టాలు పడ్డ సంఘటనలను స్థానికులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పెన్నా కరకట్టల తాత్కాలిక మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసేలా జిల్లా అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు నాయుడు కి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రానున్న భారీ వర్షాలు,



వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

ఎగువనున్న సోమశిల నుంచి పెన్నానదికి వచ్చే వరద ప్రవాహాన్ని దృష్టిలో వుంచుకొని పొర్లు కట్టలు నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. తాత్కాలిక మరమత్తులే కదా అని నాసిరకంగా పనులు చేస్తే సహించేది లేదన్నారు.
వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వుండి వీలైనంతవరకు ఆస్థి, ప్రాణ నష్టాలు తగ్గించే ప్రయత్నం చేయాలని కోరారు. మత్స్యకార సోదరులు చేపల వేటకు తాత్కాలిక విరామం పాటించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. అధికారులు పరస్పర సమన్వయంతో ప్రజలను విపత్తు నుంచి రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలని కోరారు. తుఫాను షెల్టర్ల వద్ద జనరేటర్, తాగునీరు తదితర ముందస్తు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్లు వరద కోతకు గురయ్యే ప్రమాదముందని ట్రాక్టర్లు జెసిబి లాంటి వాహనాలను అందుబాటులో వుంచు కోవలసిందిగా అధికారులకు ఆదేశించారు. స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులకు సహకరించి సహాయక చర్యలలో పాల్గొనవలసిందిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఇఇ విజయభాస్కర్ రెడ్డి, తహసీల్దార్ గోపికృష్ణ, ఎంపీడీఓ నాగేంద్ర బాబు, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఇందుకూరు పేట టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, రావెళ్ల వీరేంద్రనాయుడు, చెంచు కిషోర్ యాదవ్, స్థానిక నాయకులు దేవిరెడ్డి రవీంద్రారెడ్డి, మధురెడ్డి, నాగరాజు,సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గానగర్‌లో కాలువ పూడికతీత

### చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి.. 3వ వార్డు కౌన్సిలర్ ప్రత్యూష..

**నెల్లూరు, అక్టోబర్ 25:**
బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో మూడో వార్డు దుర్గానగర్‌లో భారీ వర్షాలు నేపథ్యంలో లోతట్టు ప్రాంతంలో కాలువ గట్లు సరిగా లేకపోవడం వల్ల రేబాల కాలువ పొంగి రోడ్లపైకి, ఇళ్లల్లోకి, నీరు ప్రవహించడంతో ,ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్ ప్రత్యూష చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళికి తెలియజేశారు. చైర్ పర్సన్ కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్‌తో కలిసి ఆ ఏరియా ను సందర్శించి పెద్ద ప్రో క్లైనర్ (200) ను పిలిపించి యుద్ధ ప్రాతిపదికన కాలువను తీపించడం జరిగిందని తెలియజేశారు.వర్షాల నేపథ్యంలో పిల్లలు వృద్దులు ఇంట్లోనే ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలియజేశారు.వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలిగితే వాటిని వెంటనే పరిష్కరించమని మన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ , ఏఈ పూజిత, పాల్గొన్నారు.



కాలువ పూడికతీత పనులను పర్యవేక్షిస్తున్న చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి, 3వ వార్డు కౌన్సిలర్ ప్రత్యూష

# 28న ప్రజా ఉద్యమం ర్యాలీ విజయవంతం చేయండి

### మాజీ మంత్రి నల్లపరెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 25:**
28న ప్రజా ఉద్యమం ర్యాలీ విజయవంతం చేయాలని మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. కోవూరు మండల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం వైయస్సార్సీపీ సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 28వ తేదీ ఉదయం 9 గంటలకు కోవూరు బజార్ సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు జరుగు నియోజకవర్గ స్థాయి నిరసన ర్యాలీలో నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, వైసీపీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, రాష్ట్ర ఆఫ్కాఫ్ మాజీ చైర్మన్, కోవూరు నియోజకవర్గ పరిశీలకులు కొండూరు అనిల్ బాబు , వైసీపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పచ్చిపాల రాధాకృష్ణ రెడ్డి,ఏపీఎల్ డి ఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్,వైసిపి జిల్లా పార్టీ రైతు విభాగం అధ్యక్షులు శివుని నరసింహారెడ్డి, వైసీపీ వాలంటీర్ల విభాగం రాష్ట్ర కార్యదర్శి కాటంరెడ్డి దినేష్ రెడ్డి, వైసీపీ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి , జడ్పిటిసి సభ్యురాలు కవరిగిరి శ్రీలత, కోవూరు మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి,ఇందుకూరుపేట మండల పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి , బుచ్చిరెడ్డిపాలెం మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి ,విడవలూరు మండల పార్టీ అధ్యక్షులు కాటంరెడ్డి నవీన్ రెడ్డి , కొడవలూరు మండల పార్టీ అధ్యక్షులు చిమటా శేషగిరి మరియు వైసీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ పదవుల్లో ఉన్న నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి

# విశ్వనాధుని సేవలో నాగేంద్రులు

**నెల్లూరు,అక్టోబర్ 25:**
శనివారం నాగుల చవితి కావడంతో ఏకంగా రెండు పాములు వచ్చి తెల్లవారుజామునే విశ్వనాధునికి పూజ చేశారు. ఆశ్చర్యకరమైన ఈ సంఘటన మనుబోలు వెంకయ్య స్వామి ఆలయం వద్ద చోటు చేసుకుంది. మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ విశ్వనాథ స్వామి వారి యొక్క దేవస్థానం వద్ద శనివారం నాగుల చవితి సందర్భంగా సుబ్రహ్మణ్యస్వామికి విశేష హోమం పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా చిల్లర వెంకటేశ్వరరావు, మంజు భార్గవి వ్యవహరించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. స్వామి పుట్ట చెట్టు దరిచుట్టి పుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకున్నారు.అర్చకులు శ్రీనివాసుల ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.



విశ్వనాధుని మూర్తి వద్దకు చేరిన నాగుపాములు

# ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ బూత్‌లలో వసతులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ..

**నెల్లూరు, అక్టోబర్ 25 :**
ఓటర్లు సజావుగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనుకులంగా పోలింగ్ బూత్ లలో అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. శనివారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6 లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6 లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించేందుకు వారి మరణ ధ్రువీకరణ పత్రాలను పొందే విధంగా వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు.అదేవిధంగా పోలింగ్ బూత్ ల మార్పు గురించి అభ్యంతరాలుంటే రాజకీయ పార్టీలు ముందస్తుగా తెలపాలన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయ్ కుమార్, టిడిపి - రసూల్, వై ఎస్ ఆర్ సి పి - వెంకట శేషయ్య, బీఎస్పీ- శ్రీరామ్, బి జె పి- శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శుక్లా

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ప్రాణభిక్ష

### 86 మందికి కోటి 10 లక్షల చెక్కులు పంపిణీ.. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 25:**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని పేద ప్రజల బాధలు అర్థం చేసుకున్న మానవతావాదిగా అభివర్ణించారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో కోవూరు నియోజకవర్గం మరియు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అనారోగ్య పీడితులకు ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి 18 విడత ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని 86 మందికి 1 కోటి 10 లక్షల విలువైన చెక్కులు అందించారు. నెల్లూరు పార్లమెంట్ పరిధికి చెందిన మరో నలుగురికి 14 లక్షల 33 వేల చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 17 నెలల వ్యవధిలో కోవూరు నియోజకవర్గంలో 473 మంది అనారోగ్య పీడితులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా 5 కోట్ల 53 లక్షల ఆర్థిక సహాయం అందచేసినట్టు తెలిపారు.ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్వారా నెల్లూరు పార్లమెంట్ పరిధిలో 44 మందికి 1 కోటి 10 లక్షల సిఎంఆర్ఎఫ్ అందించామన్నారు. ఆసుపత్రి బిల్లులు చూసి భయపడి ఇక తమకు



మాట్లాడుతున్న కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

దిక్కెవరిని కుములి పోతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆశాజ్యోతిగా నిలిచిందన్నారు. అనారోగ్యం పాలై ఆర్థికంగా చితికిపోయిన లక్షలాది కుటుంబాలకు సిఎం చంద్రబాబు నాయుడు పెద్ద దిక్కుగా ఆదుకుంటున్నారన్నారు. గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన రోగాలతో బాధపడుతున్న ఎంతో మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించి,వారి ప్రాణాలను కాపాడుతున్న ముఖ్యమంత్రి కోవూరు ప్రజానీకం తరుపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి అనేది కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వరంగా పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్టం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారనుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోవూరు,ఇందుకూరుపేట, విడవలూరు,కొడవలూరు, బుచ్చిరెడ్డి పాళెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు,మాజీ మండల అధ్యక్షులు,మండల సమన్వయకర్తలతో పాటు యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలు , తెలుగుదేశం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

# వైకాపా నిరసన పోరు పోస్టర్ ఆవిష్కరణ

### ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ ..

**నెల్లూరు, అక్టోబర్ 25:**
నెల్లూరు రాంజీనగర్ వైసిపి సిటీ ఆఫీసులో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ చేపట్టనున్న నిరసన పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్చార్జులు,నేతలతో కలిసి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు నగర నియోజకవర్గ పరిశీలకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్టానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి పాలన ప్రారంభమయ్యే వరకు కేవలం11 మెడికల్ కళాశాలలో ఉంటే....ఈ రాష్ట్రానికి ఏకంగా 17 నూతన మెడికల్ కళాశాలలను తీసుకువచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కింది అన్నారు.ఈరోజు జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన మెడికల్ కళాశాలన్నిటినిఅమ్మకానికి పెట్టిన చరిత్ర చంద్రబాబు నాయుడుదన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు, పోరాటాలు చేపడుతున్నామని తెలిపారు. దీనిపై ప్రజల్లో ఎంతో వ్యతిరేకత ఉన్నప్పటికీ.. ఎలా అయినా సరే మెడికల్ కళాశాలలను. అమ్మేయాలనే దుర్బుద్ధితో చంద్రబాబు నాయుడు కుటిల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడుకు సంబంధించిన ఎమ్మెల్యేలు, మంత్రులకు ఈరోజు మెడికల్ కళాశాలను అప్పనంగా దోచిపెడుతున్నారని అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిలిపివేసే దిశగా వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ఉధృతంగా సాగుతుందన్నారు. ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఇంట్లో ప్రతి ఒక్కరు స్పందిస్తున్న తీరు చూస్తుంటే ఇవి కోటి సంతకాలు కాదు 2 కోట్ల సంతకాలైన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అన్నారు.
నెల్లూరు నగరంలో కూడా ఈ కోటి సంతకాల సేకరణ 60 వేలు



ర్యాలీ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

అనుకుంటే లక్ష దాటిపోయే పరిస్థితి కనిపిస్తుంది అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 28వ తేదీ వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని వి ఆర్ సి అంబేద్కర్ బొమ్మ వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ప్రజలతో ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కి మెమొరండం అందజేస్తామన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించడం తగదని, ప్రభుత్వం పునరాలోచించుకొ ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. ఈనెల 28వ తేదీ నెల్లూరు నగర నియోజకవర్గం లో జరగనున్న ర్యాలీకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ భాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పెర్నాటి కోటేశ్వర రెడ్డి,కార్పొరేటర్లు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు ఉమా మహేష్, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి, కరీముల్లా, కామాక్షి దేవి, జయలక్ష్మి, జిల్లా యాక్టివిటీ కార్యదర్శి జహీద్, 4,5,11,52 డివిజన్ ఇన్ చార్జ్ లు సందాని, సుబ్బా రెడ్డి,మహేష్ యాదవ్,మహబూబ్ బాషా, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ చలపతిరావుకు జగన్ పరామర్శ

**నెల్లూరు, అక్టోబర్ 25:**
కూటమి ప్రభుత్వ అక్రమ కేసులతో 33 రోజులుగానెల్లూరు జిల్లా జైల్లో ఉండి విడుదలైన డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ వీరి చలపతిరావుని శనివారం మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఫోన్లో పరామర్శించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్ని కష్టాలు పెట్టిన మిమ్మల్ని వీడే ప్రసక్తే లేదు మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ఎన్ని ఇబ్బందులైన ఎదుర్కొంటాం ఎన్ని న్యాయ పోరాటాలైన చేస్తాం ఇది మా బాధ్యత అని తెలియజేశారు. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మీకు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని జగన్ అన్నారు.




హెచ్ఐవి హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

# హెచ్ఐవి హెల్త్ క్యాంప్

**నెల్లూరు, అక్టోబర్ 25:**
చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్సు స్కీం వారి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డిపాళెం మండలం కాళయకాగొల్లు గ్రామం సబ్ సెంటర్‌లో శనివారం హెచ్.ఐ.వి హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్, సూపర్వైజర్, సి.యల్.డబ్యూ-12 జె.ఐతాంబ, 104 సిబ్బంది , హెచ్‌యస్ శివకుమార్, ఎ.యన్.యంలు, ఆశావర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామస్తులకు హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు.



వేమిరెడ్డి దంపతులకు ఆహ్వానపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

# ఆలయ పునర్నిర్మాణానికి వేమిరెడ్డి దంపతులకు ఆహ్వానం

**నెల్లూరు, అక్టోబర్ 25:**
నెల్లూరు మూలాపేటలోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ పునః నిర్మాణ కార్యక్రమం ఈనెల 29న జరగనుంది.ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి లను ఆలయ అధికారులు అర్చకులు ఆహ్వానం పలికారు. ఈ మేరకు శనివారం నగరంలోని విపిఆర్ నివాసంలో ఇందుకు సంబంధించి కరపత్రాలను వేమిరెడ్డి దంపతులకు అందజేశారు. స్థానిక మూలాపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాన్ని సుమారు 16.7 కోట్ల రూపాయలతో దేవస్థానం పునః నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి స్వహస్తములతో శ్రీకారం చుడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నెల్లూరు, అక్టోబర్ 25 :**
ప్రవాసాంధ్రుల సంక్షేమం అభివృద్ధి, భద్రతలో భాగంగా ప్రభుత్వం ఏపీఎన్ఆర్టి సొసైటీ ద్వారా ప్రవాసాంధ్ర భరోసా భీమా పథకాన్ని అందిస్తోందని, ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుబాయ్ లో ప్రారంభించినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె. ఎస్ విశ్వనాథన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకం ద్వారా విదేశాల్లో పనిచేస్తున్న రాష్ట్రానికి చెందిన ఉద్యోగులు, విద్యార్థులు లబ్ధి పొందవచ్చు. ఉద్యోగులు, వలస కార్మికులు, విద్యార్థుల కొరకు ఈ పథకం ప్రవేశపెట్టబడింది. బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వల్ల మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించబడుతుంది.ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు వెళ్లిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తున్నారు.ఈ పథకంలో నమోదు చేసుకోవడానికి https://apnrts.ap.gov.in/insurance వెబ్ సైట్ ను సందర్శించాలన్నారు. మరిన్ని వివరాలకు: 24/7 హెల్ప్లైన్ నెంబరు 863 2340678, వాట్సాప్: 85000 27678లో సంప్రదించగలరు అని సమాచార పౌర సంబంధాల డిడి తెలియజేశారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మంచిర్యాల సహకార శాఖ అధికారి

**మంచిర్యాల , అక్టోబర్ 25 :**
మంచిర్యాల జిల్లా సహకార శాఖ అధికారి రాథోడ్ బిక్కు, తన నివాసంలో రెండు లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఎ.సి.బి) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఎ.సి.బి. అధికారులు అధికారి రాథోడ్ బిక్కును అరెస్టు చేశారు. ఈ ఘటన జిల్లా కేంద్రంలోని ఇక్బాల్ అహ్మద్ నగర్ లో చోటుచేసుకుంది.



పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు

# భక్తి శ్రద్ధలతో నాగుల చవితి పూజలు

**ఎల్ఎన్ పేట, అక్టోబర్ 25:**
లక్ష్మీ నర్సు పేట మండలంలోని గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో నాగుల చవితి పర్వదినం సందర్భంగా శనివారం పూజలు నిర్వహించారు.కుటుంబ సభ్యులు సమేతంగా పుట్ట వద్ద కు వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో పూజలు చేశారు.పుట్టలో ఆవు పాలు, కోడి గుడ్డు వేసి చలిమిడి, నువ్వులు తో తయారు చేసిన చిమ్మిలి ను నైవేద్యంగా ఉంచి నాగదేవత కు పసుపు కుంకుమలు తో పూజలు చేశారు.అలాగే బాణా సంచా కాల్చి ఆనందోత్సవాల జరుపుకున్నారు.నాగదేవతను పూజించడం వల్ల సర్ప దోషాలు తొలగి సుఖసంతోషాలు జీవనం సాగించడానికి దోహదపడుతుందని భావిస్తారు. రాత్రి ఇళ్లు వద్ద దీపాలు వెలిగించి బాణాసంచా కాల్చి ఆనందోత్సవాల జరుపుకున్నారు.

# తండ్రే కాటేశాడు..

## కూతురిపై అత్యాచారం.. గర్భస్రావం ప్రయత్నంలో బాలిక మృతి..

**పాతపట్నం, అక్టోబర్ 25:**
మనిషి రూపంలో మృగాలు ఇంకా ఉన్నాయనే విషయం మరోసారి బహిర్గతమైంది. తండ్రి అనే పేరు పాపానికే పునీతమైనది కానీ ఓ దుర్మార్గుడు ఆ పవిత్రమైన బంధాన్నే మసకబార్చాడు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని వెంకటగిరిలో నివసిస్తున్న ఓ వ్యక్తి తన 11 ఏళ్ల కూతురిపై అత్యాచారం చేసి గర్భవతిని చేసిన ఘోర ఘటన వెలుగులోకి వచ్చింది.గర్భం బయటపడకుండా చేయాలనే ప్రయత్నంలో, తండ్రి శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అక్రమంగా గర్భస్రావం చేయించడానికి ప్రయత్నించాడు. అయితే చికిత్స వికటించి చిన్నారి మృత్యువాత పడింది.ఈ అమానుష ఘటన స్థానిక ప్రజల్లో తీవ్ర ఆవేదన రేపింది. ఈ ఘటనపై పాతపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ కేసు నమోదు చేశారు. టెక్కలి డీఎస్పీ డి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో పోలీసులు వేగంగా దర్యాప్తు జరిపి నిందితుడిని పట్టుకున్నారు.తదుపరి విచారణ అనంతరం నిందితుడిని పాతపట్నం కోర్టులో ప్రవేశపెట్టగా, కోర్టు నవంబర్ 7 వరకు రిమాండ్‌కు పంపింది.

## అన్నమయ్య జిల్లాలో పాఠశాలలకు సెలవులు

**రాయచోటి, అక్టోబర్ 25:**
భారీ వర్షాల కారణంగా అన్నమయ్య కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచనలతో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఈ నెల 27, 28 తేదీల్లో సెలవులు ప్రకటించారు. ఈ సందర్భంగా డీఈవో సుబ్రహ్మణ్యం ఆదేశాలు జారీ చేశారు. అన్ని డివిజన్ల విద్యా శాఖ అధికారులు, మండలాధికారి లు హెచ్ఎంలకు సమాచారం అందజేయాలని సూచించారు.

# విద్యార్థుల్లో చట్టజ్ఞానం పెంపే సమాజ భద్రతకు పునాది

## మహేంద్ర జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు జూనియర్ సివిల్ జడ్జ్ ఎమ్. రోషిని..

**పాతపట్నం, అక్టోబర్ 25:**
విద్యార్థుల్లో చట్టజ్ఞానం పెంపే సమాజ భద్రతకు పునాది అని జూనియర్ సివిల్ జడ్జ్ ఎమ్. రోషిని అన్నారు.విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు లక్ష్యంగా పాతపట్నం జూనియర్ మహేంద్ర కళాశాలలో శనివారం నాడు నిర్వహించిన "న్యాయ విజ్ఞాన సదస్సు" ప్రజల్లో చైతన్యం రేపింది. ఈ కార్యక్రమానికి పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జ్ ఎమ్. రోషిని అధ్యక్షత వహించారు. ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ "చట్టం తెలియకపోవడం నేరానికి కారణం అవుతుందన్నారు. చట్ట అవగాహన కలిగి ఉంటేనే మన భవిష్యత్తు సురక్షితం అవుతుంది," అని స్పష్టం చేశారు.పిల్లల రక్షణకు 'పోక్సో చట్టం' కవచం: 18 సంవత్సరాల



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జ్ ఎమ్. రోషిని



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జ్ ఎమ్. రోషిని

లోపు పిల్లలను లైంగిక వేధింపులు, అశ్లీలత, ఇతర నేరాల నుండి రక్షించేందుకు ప్రభుత్వం రూపొందించిన 'పోక్సో చట్టం గురించి విద్యార్థులకు వివరించారు.ఈ చట్టం అమలు వల్ల పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడే వారు కఠిన శిక్షలకు గురవుతారని రోషిని తెలియజేశారు.పిల్లల భద్రత కేవలం తల్లిదండ్రుల బాధ్యత కాదు, సమాజమంతా కలిసి కాపాడాలన్నారు. ర్యాగింగ్ అనేది నేరం, సరదా కాదు!: విద్యాసంస్థల్లో ర్యాగింగ్ పేరుతో జరిగే వేధింపులు విద్యార్థి జీవితాలను చీకట్లోకి నెట్టేస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్‌కు పాల్పడినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయవచ్చని గుర్తు చేశారు."స్నేహం పేరుతో వేధింపులు చేయడం సరదా కాదు అది నేరం అని విద్యార్థులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు జి. ఫాల్గుణరావు, ఎం. రమణ, యుగంధర్, ఏఎస్ఐలు జామి శ్రీరాములు, సింహాచలం, కళాశాల డైరెక్టర్ శాసనపురి మధుబాబు, ప్రిన్సిపల్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వంద శాతం ఫలితాలే లక్ష్యం

## విద్యార్థులపై ఒత్తిడి కాదు, శ్రద్ధ పెంచాలి.. సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయ అధికారి వై. యశోద లక్ష్మీ..

**పాతపట్నం, అక్టోబర్ 25:**
వంద శాతం ఫలితాలే లక్ష్యం అని సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయ అధికారి వై. యశోద లక్ష్మీ అన్నారు. విద్య అనేది భవిష్యత్తు పునాది అని, ఆ పునాది బలంగా ఉండాలంటే ఉపాధ్యాయులు, విద్యార్థులు, నిర్వాహకులు ఒకే దిశగా కృషి చేయాలని అన్నారు. శనివారం మండలంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తరగతులు, డార్మెటరీలు, వంటశాల, మరుగుదొడ్లు వంటి విభాగాలను పరిశీలించారు.విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, పరిశుభ్రత వంటి విలువలు పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు."విద్యార్థులపై ఒత్తిడి పెట్టకుండా, వారిలో నేర్చుకునే ఆసక్తి పెంచాలి. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలంటే ఇప్పటి నుంచే క్రమబద్ధమైన ప్రణాళిక అవసరం," అని ఆమె స్పష్టం చేశారు.యశోద లక్ష్మీ విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడుతూ వారి అభ్యాస పద్ధతులు, వసతి సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. నాసిరకమైన ఆయిల్ వాడకం చర్చనీయాంశంఆయన సందర్శనలో ఒక కీలక అంశం వెలుగులోకి వచ్చింది. విద్యార్థుల



సరుకులు పరిశీలిస్తున్న వై. యశోద లక్ష్మీ

భోజనంలో నాసిరకమైన వంటనూనె వాడుతున్నట్టు గుర్తించిన అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.ఇంత ఆధునిక కాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడం గంభీర తప్పిదమని పేర్కొన్నారు.విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతపైన నిరంతర పర్యవేక్షణ అవసరమని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు."విద్యా ప్రగతికి పోషకాహారం కూడా అంతే ముఖ్యమైంది. పిల్లల ఆరోగ్యంపై రాజీ అస్సలు ఉండరాదు," అని ఆమె స్పష్టం చేశారు. గురుకులాలు ఆదర్శంగా మారాలిబీఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.పద్మావతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు విద్యార్థులతో మాట్లాడుతూ పరిశుభ్రత, క్రమశిక్షణను జీవనశైలిగా మార్చుకోవాలని సూచించారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయ అధికారి వై. యశోద లక్ష్మీ. విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న దృశ్యం

# ప్రజా ఉద్యమం విజయవంతం చేయండి

## ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ.. వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి శిమ్మ సాంబశివరావు..

**శ్రీకాకుళం, అక్టోబర్ 25:**
కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన గా ఈ నెల 28 న వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో చేపట్టుతున్న ప్రజా ఉద్యమం కార్యక్రమం విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి శిమ్మ సాంబశివరావు పిలుపునిచ్చారు.శనివారం ఎల్ ఎన్ పేట మండల కేంద్రంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ప్రజా ఉద్యమ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయం ప్రజా వ్యతిరేకమని ఆయన తెలిపారు. ఇలాంటి నిర్ణయాలు తో ప్రజలకు వైద్యం భారం గా మారుతుందని ఆయన తెలిపారు.భవిష్యత్య ను ఆలోచన చేయకుండా రాజకీయ కక్ష తో మెడికల్ కాలేజీలు ప్రయివేటు పరం చేయడం వాటివలన కలిగే దుష్ప్రభావాల పై ప్రజలకు అవగాహన కల్పించడం వైఎస్ఆర్సీపీ ధ్యేయం అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ఉద్యమ కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని ఆయన చెప్పారు.ప్రజా ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ, గ్రామస్థాయిలో అవగాహన సమావేశాలు, ర్యాలీలు ద్వారా ప్రజల మద్దతు సాధించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని వివరించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా ఉద్యమం విజయవంతం చేయాలని సాంబశివరావు కోరారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైకాపా నేతలు

# ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాలి

## మండల వైసీపీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ ..

**పాతపట్నం, అక్టోబర్ 25:**
రాష్ట్ర ప్రజల ప్రయోజనాల రక్షణకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమం విజయవంతం కావాలని పాతపట్నం మండల వైసీపీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని అంతరాబ జంక్షన్లో వైసీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదేశాలమేరకు ప్రజా ఉద్యమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజల భవిష్యత్తును దెబ్బతీసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయం ప్రజా వ్యతిరేకమైంది. ఈ నిర్ణయాన్ని ప్రజల మధ్యకు తీసుకెళ్లి, దాని దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం పార్టీ ధ్యేయం," అన్నారు. అలాగే ఈ నెల 28వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరిగే ప్రజా ఉద్యమ ర్యాలీలలో భాగంగా పాతపట్నం కేంద్రంలో సంబంధిత అధికారులకు వినతి పత్రం అందించనున్నట్లు తెలిపారు. ప్రజా ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ, గ్రామస్థాయిలో అవగాహన సమావేశాలు, ర్యాలీల ద్వారా ప్రజల మద్దతు సాధించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయని వివరించారు. సమావేశంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని "ప్రజల పక్షాన వైసీపీ ప్రజా ఉద్యమం విజయవంతం కావాలి" అంటూ నినాదాలు చేశారు.. ఈ కార్యక్రమంలో సవిరిగాన ప్రదీప్, ఏనుగుతల సూర్యం, పద్మ నేతాజీ, పనుకు మోహన్, తమ్మిరెడ్డి వంశీ, గోకవలస రాము, తూలుగు ప్రవీణ్, పిన్నింటి ఫల్గుణరావు, మజ్జి తిరుపతిరావు, పెద్దింటి తిరుపతిరావు,సవిరిగాన కృష్ణారావు, శివాల లావణ్య, పుట్టంశెట్టి, శంకరరావు, చింతాడత్రినాధరావు, కంటుబోతు గోపి, మజ్జిఆఫీసు, పెద్దింటి సుందరరావు, పైలా భోగరాజు, బొత్స సంతోష్ కుమార్, డకర చిన్నారావు, మజ్జి జోగారావు తదితరులు పాల్గొన్నారు..





పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మండల వైసీపీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్





పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైకాపా నేతలు



మాలే పాటి కుటుంబాన్ని పరామర్శించిన వేమిరెడ్డి దంపతులు, రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్

# మాలేపాటి సుబ్బానాయుడు మృతి తీరని లోటు

## మాలేపాటి కుటుంబాన్ని పరామర్శించిన వేమిరెడ్డి దంపతులు

**నెల్లూరు, అక్టోబర్ 25:**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు మృతి తీరని లోటని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తదితరులతో కలిసి దగదర్తిలోని మాలేపాటి నివాసానికి వెళ్లి మాలేపాటి సుబ్బా నాయుడు, మాలేపాటి భాను చందర్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ దగదర్తి మండల అధ్యక్షుడిగా, కావలి నియోజకవర్గ ఇన్ చార్జిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పార్టీకి, ప్రజలకు ఉత్తమ సేవలు అందించారన్నారు. పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేయడమే గాక మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందారని గుర్తు చేశారు. మాలేపాటి అన్న కుమారుడు మాలేపాటి భానుచందర్ మృతి చెందిన 24 గంటలు గడవక ముందే సుబ్బానాయుడు కూడా మరణించడం చాలా బాధాకరమని, ఎంతో ఆత్మీయంగా ఉండే కుటుంబసభ్యుడిని కోల్పోయామని పేర్కొన్నారు. సుబ్బానాయుడు పార్టీ పట్ల చూపిన నిబద్ధత, ప్రజలకు సేవ చేయాలన్న తపన అందరికీ ఆదర్శమని చెప్పారు. ఈ కష్టకాలంలో మాలేపాటి కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరి, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుషుమ్న క్రియా యోగ పోస్టర్ ఆవిష్కరణ

## ఎంపీ వేమిరెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 25:**
సుషుమ్న క్రియా యోగా ద్వారా మానసిక,ఆధ్యాత్మిక ప్రశాంతత చేకూరుతుందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం నెల్లూరులోని ఆయన నివాసంలో సుషుమ్న క్రియా యోగా కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 4న సాయంత్రం 5 గంటలకు నెల్లూరులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్లో పూజ గురువులు శ్రీశ్రీశ్రీ ఆత్మానందమయి అమ్మచే సుషుమ్న క్రియా యోగ ధ్యాన కార్యక్రమం నిర్వహించబడు తుందన్నారు.స్పిరిచ్యువల్ నాడికి సంబంధించిన ఈ యోగ క్రియ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. క్రియా యోగ ద్వారా మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక ఆనందం లభిస్తుందని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి సుమారు వెయ్యి మంది పాల్గొంటున్నారని జిల్లా వాసులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎంతో సహకరిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం ద్వారా క్రియా యోగా విశేషాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. నవంబర్ 4 ని జరిగే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో లాయర్ పత్రిక సంపాదకులు అధినేత శివప్రభాత్ రెడ్డి, నిర్వాహకులు శ్రుత కీర్తి, ప్రశాంతి, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.



సుషుమ్న క్రియ యోగ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

# ఎపి ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం అక్రమ రవాణాకు చెక్

## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్..

**గూడూరు, అక్టోబర్ 25:**
ఎపి ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం నాణ్యత ను తెలుసుకుని కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచించారు. గూడూరు పట్టణంలోని గౌడ వైన్స్ షాప్‌లో ఎపి ఎక్సైజ్ సురక్ష యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాటాడుతూ తాడేపల్లి ప్యాలెస్ లోనే కల్తీ మద్యం ఫార్ములా ఉందని అన్నారు. గత ఐదేళ్లు లిక్కర్ మాఫియా నడిపి రూ.3500కోట్లు దోచుకున్న విషయాన్ని ప్రజల దృష్టి మళ్లించడానికి గత ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. అందులో భాగంగానే చిత్తూరు జిల్లా ములకల చెరువు, ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం అంశం తీసుకొచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశ్యంతోనే కుట్ర పూరితంగా కల్తీ మద్యం ఫార్ములా ను తాడేపల్లి ప్యాలెస లో తయారు చేశారన్నారు. జోగి రమేశ్ అనుచరుడు సురేష్ మొలకల చెరువు కల్తీ మద్యం తయారి కేంద్రం ఆచూకి ఎక్సైజ్ అధికారులకు ఫోన్ చేసి చెప్పాడని, ఆ కుట్రను కూటమి ప్రభుత్వానికి ఆపాదించేందుకు ప్రయత్నించారన్నారు.
గత ఐదేళ్లు సరఫరా చేసి జే బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు, అమెరికా ల్యాబ్లు స్పష్టం చేశాయన్నారు. ముడుపుల సొమ్ముతో మనీ లాండరింగ్ ద్వారా దుబాయ్ వంటి దేశాల్లో వ్యాపారాలు, భూములు కొనుగోలు చేసినట్లు ఫోరెన్సిక్ విశ్లేషణలో బయటపడిన వైసీపీ నేతల బండారం బయటపడిందన్నారు. వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి 2013లో ఆఫ్రికాలోని కామెరూన్ లో రెడ్డీస్ గ్లోబల్ ఇండస్ట్రీస్ పేరుతో కల్తీ మద్యం వ్యాపారం చేశారన్నారు. కల్తీ మద్యం జరిగిందని అక్కడ స్వయంగా అక్కడ మంత్రి ఆ కంపెనీని సీజ్ చేశారు. సునీల్ రెడ్డి, అనిల్ రెడ మీ బినామీలు కాదా అని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే పలువురిని అరెస్టు చేశారన్నారు. ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలపై ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబిస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటు, ఎన్నికల సమయంలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరిన దాసరి పల్లి జయచంద్ర రెడ్డి, కట్టా సురేంద్ర నాయుడులను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి, తగిన విచారణ చేపట్టాలని నిర్ణయించారనానరు. కల్తీ మద్యం గుర్తించేందుకు ఏపీ ఎక్సైజ్ సురక్ష అనే యాప్ అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోంది..దీని ద్వారా రాష్ట్రంలో జరిగే కల్తీ మద్యానికి చెక్ పెడుతున్నామన్నారు. గతంలో విజయవాడలో వైసీపీ నాయకుడు మల్లాది విష్ణుకు చెందిన బార్ లో కల్తీ మద్యం తాగి 6గురు చనిపోతే అదే మల్లాది విష్ణుకు 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ టికెట్ ఇచ్చింది జగన్ రెడ్డి కాదా? పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదన్నారు. మీకు మద్యం మాఫియాలో భాగస్వాములు కాబట వైసీపీ హయాంలో మద్యం రేట్లు పెంచడం వల్ల మద్యానికి బానిసైన వ్యక్తులు శానిటైజర్ తాగి 48మంది చనిపోయారన్నారు. సొంత బ్రాండ్లను ప్రమోట్ చేసి జాతీయ , అంతర్జాతీయ బ్రాండ్లను స్టేట్ లో లేకుండా చేశారన్నారు. గత ప్రభుత్వంలో 3 లక్షల బెల్ట్ షాపులు నడిచాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బెల్ట్ షాప్ లకు చెక్ పెట్టామన్నారు. బెల్ట్ షాప్ నడిపిన వారికి 5 లక్షల జరిమానా విధించి కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాకపట్నం ,కాకినాడ ,గుంటూరు ,కర్నూలు చిత్తూరులో నూతన పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షించి కల్తీ మద్యం ను నివారిస్తున్నాం అని అన్నారు





మాట్లాడుతున్న గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్

# సర్దుకుపోండి

## ఎంపీటీసీలకు ఉషశ్రీ చరణ్ సూచన..
## మావల్ల కాదు.. అవిశ్వాసానికే మొగ్గు ..

**రొళ్ల, అక్టోబర్ 25 :**
మరోమారు పరిగి లో శనివారం నిర్వహించిన సమావేశంలోను ఎంపీటీసీ లు అవిశ్వాశానికే పట్టుబట్టినట్లు తెలిసింది. చివరి ప్రయత్నంగా శనివారం పరిగి లో జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్, నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప లు ఎంపీటీసీ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఎంపీపీ పాలన ఇప్పటికే నాలుగు సంవత్సరాలు పూర్తి అయింది ఉన్నా కొద్దిరోజులు సర్దుకుపోతే సరిపోతుంది కదా అని జిల్లా అధ్యక్షులు సూచించగా అందుకు ఎంపీటీసీ లు ససేమిరా అన్నట్లు తెలిసింది. తాము ఈ నాలుగు సంవత్సరాల్లో ఎన్నో అవమానాలు గుర్తైనామని తమకు కనీస గౌరవం ఇవ్వలేదని వివరించినట్లు సమాచారం. తాము ఎంపీపీ, వైస్ ఎంపీపీ లను దింపడమే తమ లక్ష్యమన్నారు. తమకు జడ్పీటీసీ సహకరించిన, సహకరిచకపోయినా పర్వాలేదని జిల్లా అధ్యక్షులతో అన్నట్లు తెలిసింది. తామంతా పార్టీ అడుగుజాడల్లోనే నడుస్తామని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆమె తో చేపినట్లు సమాచారం. అనంతరం జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్ ను సన్మానం చేశారు.


జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్‌ను సన్మానించిన ఎంపీటీసీలు

# తాగునీటి సమస్య తీర్చాలని ఖాళీ బిందెలతో నిరసన

**రొళ్ల,అక్టోబర్ 25 :**
స్థానిక మారుతి కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను తీర్చాలని కోరుతూ శనివారం మహిళాలు ఖాళీ బిందెలతో మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు.మారుతి కాలనీలో రెండు బోర్ బావులూండగా బాలాజీ ప్రాథమికోన్నత పాఠశాల పక్కన ఉన్నా బోర్ లోకి అమర్చిన మోటర్ పైపులు వేరై బావులోకి మోటర్ పడిపోవడం తో నీటి సమస్య ఏర్పడిందని తెలియజేసారు. ఈ ఓ ఆర్ డి శ్రీనాథ్ కలుగజేసుకొని వెంటనే నీటి సమస్య తీర్చుతామని తెలపడంతో నిరసనను విరమించారు. వెంటనే మరొక బోర్ బావి నుంచి దిగువ ప్రాంతానికి నీళ్లు వెళ్లడానికి గేట్ వాల్ ను అమర్చి తాత్కాలికంగా నీటి సమస్యను తీర్చారు.


ఎంపీడీఓ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

# మండలస్థాయి క్రీడా పోటీలు

**రొళ్ల, అక్టోబర్ 25 :**
గురుకుల పాఠశాలలో శనివారం మండల స్థాయి ఎస్ జి ఎఫ్ స్పోర్ట్స్, గేమ్స్ నిర్వహించారు. అండర్ -14, 17 కేటగిరి లో ఖో ఖో లో ,విన్నర్స్ గా అల్పనపల్లి అండర్ - 14 గర్ల్స్ వాలీబాల్ లో ఎం.రాయపురం.చెస్ లో రత్నగి రి విద్యార్థులు కబడ్డీ రత్నగిరి స్టూడెంట్స్ గెలుపొందారు. డివిజన్ స్థాయికి ఎంపకైనారని పీడీ మోహన్ తెలిపారు.


గర్ల్స్ కేటగిరిలో గెలుపొందిన విద్యార్థినులు


డివిజన్ స్థాయికి ఎంపికైన విద్యార్థులు

# 27న అంబేద్కర్, జగజీవన్ రామ్ విగహ ప్రతిష్ఠ

### మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి
### ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్
### మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు
### వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్










**అమరాపురం, అక్టోబర్ 25:**
మడకశిర మండల పరిధిలో బేగార్లపల్లి గ్రామంలో ఈనెల 27 తేదీ బాబా సాహెబ్ అంబేద్కర్, మరియు బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,, రాష్ట్రం నలుమూలల నుంచి శాసనసభ్యులు మరియు పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్న సందర్భంగా భారీ సంఖ్యలో నాయకులు హాజరై విజయవంతం చేయాలని అమరాపురం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి , మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దాదా పీర్, వలస బిఎస్ నాగరాజు, వీరప సముద్రం మంజునాథ్, గౌడనకుంట ఎల్ఐసి నాగరాజు,, మద్దనకుంట రఘు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో , , ప్రజా ప్రతినిధులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# రామాయణం, మహాభారతం ప్రతి ఒక్కరూ చదవాలి

## జాతీయ ఉమెన్ రైట్స్ సభ్యురాలు సాయని విజయభారతి ..

**దువ్వూరు, అక్టోబర్ 25:**
మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలోని కొత్త రామాలయంలో సప్తశక్తి సంగం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ ఉమెన్ రైట్స్ సభ్యురాలు విజయభారతి, విశ్రాంత అధ్యాపకురాలు ఇండ్ల భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో కుటుంబ వేస్తా పదిలంగా ఉండాలని అందుకు ప్రతి ఒక్కరూ రామాయణం మహాభారతం చదవాలని చదివి తమ పిల్లలకు బోధించాలని మన భారత దేశంస్కాట్లాండ్ దేశం, మనదేశంలోని కుటుంబ వ్యవస్థను నాశనం చేయాలని సర్వే చేయించారు. ఆ సర్వేలో తేలిన నిజాలు ఏమిటంటే భారతదేశంలో మహాభారతం, రామాయణం అనే గ్రంథాలు ఉన్నంతవరకు ఆ దేశంలోని కుటుంబ వ్యవస్థను నాశనం చేయలేరని వారికి సర్వేలో తేలిందని ఆ దేశంలోని వారు తెలిపారు అన్నారు. దేశము, ప్రపంచంలోని ప్రస్తుత పరిస్థితులు, సవాళ్లను పరిష్కరించడంలో మన బాధ్యతను సప్తశక్తి సంగం ద్వారా తెలుసుకున్న తర్వాత, రండి అందరం సంకల్పం చేద్దాం.గృహములో అగ్నిహోత్రం చేద్దాము, సాయంకాలము ఆవు నెయ్యితో దీపాలు వెలిగిద్దాము, తులసి మొక్కలు నాటుదాం అన్నారు. అతిథులు లేదా కుటుంబ సభ్యులకు చిన్న పాత్రలో అవసరమైనంత మాత్రమే నీళ్లు ఇద్దాం అధిక దాహం వేస్తే రెండోసారి ఇవ్వవచ్చు అన్నారు. ఇంటి పెరడులోని భూమిలో, లేదా కుండీలలో పేడ లేదా సేంద్రియ ఎరువును వేసి, రోజు ఉపయోగించే కూరగాయలు, పూల మొక్కలు పెంచుదాం అన్నారు. వారంలో కనీసం ఒక్కసారి కుటుంబ సభ్యులతో కలిసి కూర్చొని భోజనం, భజన, సత్సంగం, సంభాషణ చేద్దాం అన్నారు.
అతిథులు లేదా పక్కవారిని చిన్నాన్న, మామ, వదిన, అక్కయ్య, చిన్నమ్మ, అమ్మ, మొదలైన సంబోధనను వయస్సును అనుసరించి ఉపయోగిద్దాం. అలాగే పిల్లల చేత కూడా అభ్యాసం చేయిద్దాం.జన్మదినము, వివాహము మొదలైన కార్యక్రమాలు భారతీయ సాంప్రదాయాన్ని అనుసరించి చేద్దాం. కుటుంబ సాంప్రదాయాలకు


హ్యూమన్ రైట్స్ సభ్యురాలు విజయభారతికి స్వాగతం పలుకుతున్న అధికారులు

అనుగుణంగా భోజనము, వేషభూషలు, ఆహ్వాన పత్రికలు మన ఆచార వ్యవహారాలను స్వదేశీ పద్ధతిలోనే ఉంచుదాం అన్నారు. మన సాంస్కృతిక ఉత్సవాలను సినిమాల్లో చూపుతున్న విధంగా కాకుండా సాంప్రదాయమైన భారతీయ పద్ధతిలో చేసుకుందాం.ఇంటి వైద్యం నేర్చుకొని ఆచరిద్దాం.వారంలో కనీసం ఒకరోజు లేదా రోజులో కొన్ని గంటలు మొబైల్ ఉపవాసాన్ని అంటే మొబైలు ఉపయోగించకుండా ఉండే మంచి ప్రయత్నం చేద్దాం అన్నారు. స్వదేశీ వస్తువులను మాత్రమే ఉపయోగిద్దాం.కుటుంబంలో విశేషంగా పండుగలు, ఉత్సవాలలో భారతీయ వంటకాలను చేసుకుందాం.మిగిలిన సరైన పద్ధతిలో పారవేయాలన్నారు. ఇతరులు దుర్వినియోగం చేస్తున్నట్లయితే దాన్ని ఆపుదాం అన్నారు. ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం కొరకు ఓటు వేసే కర్తవ్యాన్ని తప్పకుండా పాటిద్దాం. సరైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకుందాం అన్నారు. . ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంజీవరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ , మైదుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి, దువ్వూరు ఎస్ ఐ వినోద్ కుమార్, ట్రైనీ ఎస్ ఐ జగదీశ్వర్ రెడ్డి , రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, ఏ ఎస్ ఐ భూషణం , ఆర్ఎస్ఎస్ నాయకులు కే.ఎల్లారెడ్డి, రామచంద్రుడు, రామాలయం కమిటీ చైర్మన్ కొండారెడ్డి, మండలంలోని పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# శనగ విత్తనాల పంపిణీ రిజిస్ట్రేషన్‌పై అవగాహన సదస్సు

## మండల వ్యవసాయ అధికారి మారెడ్డి కృష్ణారెడ్డి ..

**ముద్దనూరు, అక్టోబర్ 25 :**
స్థానిక వ్యవసాయ కేంద్రంలో రైతు సేవా కేంద్రం సిబ్బందికి శనగ విత్తనాల పంపిణీ రిజిస్ట్రేషన్‌పై మండల వ్యవసాయ అధికారి మారెడ్డి కృష్ణారెడ్డి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుంచి రైతులకు శనగ విత్తనాల పంపిణీ కొరకు రిజిస్ట్రేషన్ చేయాలని సిబ్బందికి సూచించారు అవసరం ఉన్న, పంట సాగు చేసే ప్రతి రైతుకు శనగ విత్తనాల ను 25% రాయితీతో అందించాలని తెలిపారు .


సిబ్బందికి సూచనలు ఇస్తున్న మండల వ్యవసాయ అధికారి మారెడ్డి కృష్ణారెడ్డి

రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియలో పాటించవలసినటువంటి నియమ


రైతు సేవ కేంద్ర సిబ్బందికి డివైసర్లు అందజేస్తున్న మండల వ్యవసాయ అధికారి మారెడ్డి కృష్ణారెడ్డి

నిబంధనలు సిబ్బందికి తెలిపారు. అలాగే విత్తన పంపిణీలో ఎలాంటి సమస్యలు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా రిజిస్ట్రేషన్ పక్రియ కొనసాగాలని తెలిపారు. తదుపరి వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం సరఫరా చేసిన మంత్ర బయోమెట్రిక్ డివైస్ లను సిబ్బందికి అందించారు. వీటిని ఉపయోగించి విత్తన పంపిణీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేస్తారని తెలిపారు. ఉన్నతాధికారులు సూచించిన ఆదేశాలను అనుసరించి, నియమ నిబంధనలను పాటించి విత్తన పంపిణీ రిజిస్ట్రేషన్ పక్రియ కొనసాగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**అట్లూరు, అక్టోబర్ 25:**
అట్లూరు మండలంలో పని చేస్తూ జూన్ 2025 లోసదిలీపై వెళ్ళన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు అటూరు ఎం. ఆర్. సి. నందు, మండల విద్యా శాఖ అధికారి ఎంఈఓ-1 కె. విలియం రాజు అధ్యక్షతన సన్మాన కార్య క్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ



బదిలీ అయిన ఉపాధ్యాయినిని సన్మానిస్తున్న దృశ్యం



బదిలీ అయిన ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో ఎంఈఓ 2ఖాదర్ వలి ఉపాధ్యాయుల పని తీరును వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అట్లూరు హెడ్మాస్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఎస్. రామాంజనేయ రెడ్డి, ఎస్. మహేశ్వర రెడ్డి, కె. చంద్ర మోహన్ రెడ్డి ,సోమ శేఖర్ మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి విశేష పూజలు

**అమరాపురం, అక్టోబర్ 25:**
అమరాపురంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శనివారం వైభవంగా కార్తీక మాస పూజలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి అర్చకులు హరీష్ బట్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.


శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రసాదం అందిస్తున్న దృశ్యం


శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవికి అభిషేకం, కుంకుమార్చన, విశేష పూజలు అమ్మవారిని పూలతో అలంకరణ శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అర్చకులు హరీష్ బట్టర్ నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా మహిళలు దీప అలంకరణ చేశారు. మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.


విరాళాన్ని దర్గా కమిటీ సభ్యులు విరాళం అందజేస్తున్న డీకే బాబు

# దర్గా అభివృద్ధికి లక్ష విరాళం

## ఉప సర్పంచ్ డీకే బాబు ..

**తలుపుల, అక్టోబర్ 25:**
మండల కేంద్రంలోని బాబా షర్ఫుద్దీన్ స్వామి దర్గా అభివృద్ధికి తలుపుల మండల వైకాపా నూతన కన్వీనర్ ఉప సర్పంచ్ చింతకుంట కృష్ణారెడ్డి బాబు లక్ష రూపాయల విరాళం అందజేశారు . శనివారం తనను కలిసిన దర్గా కమిటీ సభ్యులకు ఆయన కార్యాలయంలో విరాళాన్ని నగదు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.


నరసమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

# వైసిపి నాయకుని తల్లి మృతి

## నివాళులర్పించిన వైసిపి నాయకులు ..

**బత్తలపల్లి, అక్టోబర్ 25:**
వైసిపి ఎస్సీ సెల్ నాయకుడు అక్కిం ముసలప్ప తల్లి అక్కిం నరసమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఎస్సీ కాలనికి మండల వైసిపి మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి,కోటి సురేష్, యోగానందాచారి,ఈడిగ కాశప్ప,బోయపాటి సూరి, టి సురేష్,దాసరి సూరి, తదితరులు వెళ్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైసిపి నాయకుడు అక్కిం ముసలప్పను పరామర్శించారు.


బిటి రోడ్డును పరిశీలిస్తున్న డిఇ వెంకటేశులు

# బిటి రోడ్డు పరిశీలన

## పిఆర్ డిఈ వెంకటేశులు ..

**రొళ్ల, అక్టోబర్ 25 :**
మండల పరిధిలోని దొడ్డెరి నుంచి పిల్లి గుండ్లు బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఇటీవల కోటి 20 లక్షలు మంజూరైనా రోడ్డు ను శనివారం పంచాయతీ రాజ్ డి ఇ వెంకటేశులు పరిశీలించారు. త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభించి అందుబాటులోకి తెస్తామని అయన తెలిపారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామికి దొడ్డెరి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోటి సంతకాల కార్యకమం విజయవంతం చేయండి

## కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్..

మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్పపర్యవేక్షణలో రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తునట్లు మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని 13 పంచాయతీల ఇంచార్జీలకు కేటాయించిన పంచాయతీలలో వైయస్సార్ పార్టీ రచ్చబండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుని రాష్ట్రంలోని మెడికల్



కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధిష్టానం కోటి సంతకాల స్వీకరణ కార్యక్రమాన్ని ఆదివారం జరిగే రచ్చబండ కార్యక్రమంలో చేయాలని ఆదేశించడం జరిగిందని అన్నారు.మండలంలోని వైకాపా కుటుంబ సభ్యులు వైస్ ఎంపీపీ సర్పంచులు ఎంపీటీసీలు మండల కమిటీ సభ్యులు జిల్లా నియోజకవర్గ అనుబంధ విభాగం అధ్యక్షులు మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు మండలంలోని వైకాపా సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆదివారం ఆయా పంచాయతీ పరిధిలో రచ్చబండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుని ప్రతి ఒక్క పంచాయతీ నుండి రెండు ఫోటోలు తీసి తన ఫోన్ నెంబర్ కు పంపాలని ఆయన కోరారు.

# ప్రొద్దుటూరులో కొనసాగుతున్న అన్నదానం

## పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం .. నిరంతరంగా పేద ప్రజలకు అన్నదానం.. టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 25:**
ప్రొద్దుటూరు పట్టణంలో పేదలకు అన్నదానం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నామని ప్రొద్దుటూరు టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని కొర్రపాడు రోడ్డులో గల పాత బస్టాండ్ యందు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో గత నాలుగేళ్లుగా ప్రతి శనివారం, పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాతబస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తనలో శక్తి ఉన్నంతవరకు ఈ అన్నదాన కార్యక్రమాన్ని అంతరాయం లేకుండా కొనసాగించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. తన తండ్రితో పాటు తన కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం వల్ల మంచి పేరు రావడం నాకు చాలా గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా అన్నదానం నిర్వహించడం, ఇందుకోసం మంచి నాణ్యత కలిగిన భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మరింత కాలం పేదలకు సేవ చేసే శక్తిని భగవంతుడు ఆయనకు ప్రసాదించాలని భోజన ప్రియులు ఆకాంక్షించారు. ఎంతో శ్రమకు ఓర్చి నిరంతరాయంగా అన్నదానం కొనసాగించడం చాలా గొప్ప విషయమని వారు పేర్కొన్నారు. పదికాలాలపాటు ఇలాగే కొనసాగాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, రిటైర్డ్ ఏఈ రామసుబ్బన్న యాదవ్. మూరబోయిన శ్రీనివాసులు యాదవ్. చింతల రాఘవేంద్ర యాదవ్. బంగి శివప్రసాద్ టైలర్ ప్రసాద్. నల్లం రవిశంకర్. ఏసునాథ రెడ్డి. డ్రైవర్ భాష. కృష్ణ. కర్ణ. పూల భాష. సోమాపురం చక్రవర్తి యాదవ్. యాదవ్. హరీష్. రవి.తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం నిర్వహిస్తున్న చల్లా రాజగోపాల్ యాదవ్. చల్లా రవిశంకర్ యాదవ్

# బంగారు నగల బ్యాగు అప్పగింత

## ఆటోలో పోగొట్టుకున్న వృద్ధ దంపతులు .. బాధితులకు అందజేసిన చిన్న చౌక్ సిఐ ఓబులేసు ..

**కడప, అక్టోబర్ 25:**
ఆటోలో రూ.8 లక్షల విలువైన బంగారు, వెండి నగలున్న బ్యాగ్ పోగుట్టుకున్న వృద్ధ దంపతులకు వెతికి కేవలం గంటలోనే అందించిన కడప చిన్న చౌక్ పోలీసులు శభాష్ అనిపించుకున్నారు.శనివారం మధ్యాహ్నం 1 గంట సమయంలో కడప నగరం, శ్రీనగర్ కాలనీలో నివాసం ఉన్న దాసరి సంటెన్న(65), దాసరి గంగులమ్మ(60 ) దంపతులు మనుమడితో కలిసి నంద్యాలలో ఉన్న తమ కుమారుడు డాక్టర్ రమేష్ ఇంటికి వెళ్లడానికి ఇంటి నుంచి ఆటోలో ఆర్టీసీ బస్టాండుకు బయలుదేరారు. ఆర్టీసీ బస్టాండ్‌లోకి వచ్చేసరికి అప్పటికే స్టాండ్ లో నంద్యాల వైపు వెళ్లే బస్సు సిద్ధంగా ఉండడంతో ఆ గాబరాలో తమ బ్యాగును ఆటో వెనుక భాగంలో వదిలి గబగబా ఆటో దిగారు. బస్సు ఎక్కిన కొంతసేపటికి బ్యాగును ఆటోలో మరిచిపోయిన విషయం గుర్తించిన వృద్ధ దంపతులు వెంటనే ఆర్టీసీ బస్టాండ్ అవుట్ పోస్టులో విధులలో ఉన్న కానిస్టేబుల్ రవిప్రకాష్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ ఈ విషయాన్ని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఓబులేసుకి తెలియజేయగా ఆయన సిబ్బందిని అప్రమత్తం చేశారు. అధికారుల సూచనల మేరకు వెంటనే రంగంలోకి దిగిన కానిస్టేబుల్ రవిప్రకాష్ రెడ్డి బ్లూకోల్ట్ సిబ్బంది తక్షణం స్పందించి చాకచక్యంగా ఆర్టీసీ బస్టాండ్, పరిసర ప్రాంతాలలో ఉన్న సీసీ పుటేజీలను పరిశీలించారు. సీసీ ఫుటేజ్ ద్వారా వచ్చిన ఆనవాళ్లను బట్టి ఆటోను పాతబైపాస్ రోడ్డులో గుర్తించారు. అటోను ట్రేస్ చేసి బ్యాగు స్వాధీనం చేసుకున్నారు. బ్యాగును తెరచి చూడగా మొత్తం 8 తులాలు బంగారు ఆభరణాలు, 15 తులాల వెండి ఆభరణాలను సీఐ దాసరి సంటెన్న, దాసరి గంగులమ్మ దంపతులకు అప్పగించారు. బ్యాగును జాగ్రత్తగా భద్రపరిచిన సదరు ఆటోడ్రైవరు పక్కీరుపల్లెకు చెందిన కామిని ఓబన్నను ప్రశంసించారు. తక్షణమే స్పందించిన పోలీసు సిబ్బంది కానిస్టేబుల్ రవిప్రకాష్ రెడ్డి, బ్లూకోల్ట్ సిబ్బంది కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, హెూమ్ గార్డ్ గురివిరెడ్డిని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అభినందించారు. చిన్న చౌక్ ఇన్స్పెక్టర్ ఓబులేసు సిబ్బందిని కడప డిఎస్పి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ప్రశంసించారు.




నగలను బాధితులకు అందజేస్తున్న చిన్న చౌక్ సిఐ ఓబులేసు

# మొంథా తుఫాన్ ఎఫెక్ట్.!

## విద్యా సంస్థలకు సెలవు ఇవ్వండి సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి, అక్టోబర్ 25:**
ఆంధ్రప్రదేశ్‌కు 'మొంథా' తుఫాను పొంచివున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మొంథా' తుపాన్ రాష్ట్రంపై ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపించనుందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రధానంగా ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా మారి తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని... 80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదల నుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ తుఫాన్ రక్షణ చర్యలకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని... తగిన వనరులతో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. తీరప్రాంత ప్రజలకు తుఫానుపై అవగాహన కల్పించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అన్ని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షించి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలన్నారు. రియల్ టైమ్‌లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అన్నీ అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్ వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు.



# జవహర్ నవోదయలో కంటి వెలుగు కార్యక్రమం

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 25 :**
ఎమ్మిగనూరులోని జవహర్ నవోదయ విద్యాలయ బనవాసిలో శనివారం కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. జాతీయ అంధత్వ నివారణలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ కమిట, ఆలుమిని ట్రస్ట్ అనుసంధానంతో (14వ బ్యాచ్ ) విద్యార్థుల ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈ .పద్మావతి మాట్లాడుతూ దృష్టి లోపం ఉన్న విద్యార్థులందరికీ కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలు అందించామన్నారు. విద్యాలయం పూర్వ విద్యార్థుల సహకారంతో ఇలాంటి కార్యక్రమం జరగటం చాలా ఆనందంగా ఉందన్నారు. ముందు ముందు ఇలాంటి కార్యక్రమములు మరిన్ని జరగాలని కోరుతున్నామన్నారు. జిల్లా ఆప్తాల్ మిక్ ఆఫీసర్స్ మహేశ్వర రెడ్డి , పరమేశ్వరరెడ్డి విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ఉపాధ్యాయులు కె. వెంకటేశ్వర్లు (టి.జి టి తెలుగు), స్టాఫ్ నర్స్ డి. శిరీష వెంకటేష్, రవిశంకర్, సుచరిత , మునిసుబ్బయ్య అలాగే ఆలుమిని విద్యార్థులు మహేష్, కిషోర్ , కృష్ణ , రఘునాథ్, శివప్రసాద్ ,చంద్రమోహన్ పాల్గొన్నారు.


విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

# టిడిపి నేత ఈడిగ ఈరన్న గౌడ్‌కు పరామర్శ

కౌతాళం, అక్టోబర్ 25:
కౌతాళం మండలం కాత్రికి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈడిగ ఈరన్న గౌడ్ అనారోగ్యంతో ఆదోని మధు హాస్పిటల్‌లో చికిత్స పొందుతతున్న విషయం తెలుసుకున్న నాయకులు అల్లూరి వెంకటపతి రాజు, టిప్పు సుల్తాన్, వల్లూరు అడివప్ప గౌడ్ పరామర్శించారు. హాస్పిటల్‌కి వెళ్లి ఈరన్న గౌడ్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరు అడివప్ప గౌడ్, కౌతాళం సింగిల్ విండో అధ్యక్షులు అల్లూరి వెంకటపతి రాజు , కర్నూలు జిల్లా తుంగభద్ర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ టిప్పు సుల్తాన్ , బాధినేహాల్ ఉమేష్ గౌడ్ పాల్గొన్నారు.


ఈరన్న గౌడ్‌ను పరామర్శిస్తున్న నాయకులు

# మాస్టర్ ఓరింయెంటేషన్ కాంటెస్ట్

**ఆదోని, అక్టోబర్ 25:**
కర్నూల్ నగరం ఎలుకూరు బంగ్లా నారాయణ పాఠశాలలో మాస్టర్ ఓరింటేషన్ కాంటెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హాజరై గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసారు. ఈ పోటీలలో జిల్లాలోని అన్ని నారాయణ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఆదోని నారాయణ పాఠశాలకు చెందిన ఒకటవ తరగతి విద్యార్థిని నంధితకు మొదటి బహుమతి, 3వ తరగతి చదువుతున్న జాస్మిత, సిద్దార్థ, అభిరామ్ సంయుక్తంగా తృతీయ బహుమతి అందుకున్నట్లు ఆదోని నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు ఏజిఎం రమేష్ కుమార్ మాట్లాడుతూ గెలుపోటములు సహజమే అని, ఓటమి గెలుపునకు తొలిమెట్టు అని అన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను అభినందిచారు.



బహుమతి అందుకుంటున్న విద్యార్థిని


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరిత , మాట్లాడుతున్న విద్యార్థిని


కళాకారులను సన్మానిస్తున్న దృశ్యం

# శ్రీశైలంలో నాగుల చవితి ప్రత్యేక పూజలు

**శ్రీశైలం, అక్టోబర్ 25:**
నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైల దేవస్థానంలోని నాగుల కట్ట వద్ద వేకువ జాము నుండి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగులు కట్ట వద్ద పత్తితో చేసిన వస్త్రం యజ్ఞోపవీతం పలు రకాల పుష్పాలు నాగమూర్తులను అలంకరించి వాళ్లతో అభిషేకించారు. నువ్వుల పిండి చలిమిడి వడపప్పులు నివేదంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. నాగుల చవితిని కొన్ని ప్రాంతాలలో శ్రావణమాసంలో ఆచరిస్తుండగా మరికొన్ని చోట్ల కార్తీక మాసంలో ఆచరిస్తారు. మన సంస్కృతిలో నాగ సంప్రదాయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని పురాణాలు చెబుతున్నాయి. శ్రీశైలంలో పలుచోట్ల నాగ విగ్రహాలు ఆలయ ప్రాకారంపై పలుచోట్ల నాగ శిల్పాలను దర్శించవచ్చు. నాగుల కట్ట వద్ద అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. కార్తీక మాసం కావడంతో గంగాధర మండపం వద్ద కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీశైలం భక్తుల రద్దీతో కలకలాడుతుంది కార్తీక మాసాన్ని పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు పవిత్ర పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి కార్తీకదీపం వెలిగించారు. భక్తుల రద్దీ కనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.


దర్శనం కోసం క్యూలైన్లలో ఉన్న భక్తులు


నాగులు కట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు

# ఘనంగా అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం

## కళాకారులను ఘన సన్మానం...

**ఆదోని, అక్టోబర్ 25:**
ఆదోని అనంత మంగళం స్వామి దేవాలయ కాంప్లెక్స్‌లో ఉన్న లలిత కళా సేవా సంస్థ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవేదిక ఆధ్వర్యంలో రంగస్థల కళాకారులుగా అనేక పాత్రలు పోషించిన కళాకారులు, రచయిత డాక్టర్ నల్లా రెడ్డి, కళాకారులు వలి సాబ్, ప్రజాత్మ గౌరవ వేదిక అధ్యక్షులు భీమ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. సంస్థ కార్యవర్గ సభ్యులు ఆయన రాజు, అనంతమంగళ స్వామి దేవాలయం అధ్యక్షులు ఈరని గౌడ్ కుమారులు కుమార్ , ఫోటోగ్రాఫర్ వీరన్న, నాగరాజు ప్రపంచ రంగస్థలం కళాకారుల దినోత్సవ సందర్భంగా కళాకారులను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులు సమాజానికి ఎంత అవసరమని, కళాకారుల వల్లే మంచి సమాజ నిర్మాణం ఇటువంటి కళాకారులకు ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలన్నారు. ఐడెంటి కార్డు ఇవ్వాలని, పెన్షన్స్ సౌకర్యం కలిగించాలని, ప్రతి నాటకానికి కొంత ఆర్థిక సహకారం అందించాలని అప్పుడే మంచి సమాచారం జరుగుతుందన్నారు. సన్మాన గ్రహీత సేవా సంస్థ అధ్యక్షులు కవి రచయిత కళాకారుడు డాక్టర్ నల్లా రెడ్డి మాట్లాడుతూ తాను చేసిన ఉడుత భక్తి సేవకు ప్రపంచ రంగాస్థల కళాకారుల దినోత్సవంగా సన్మానించడం సంతోషమన్నారు.


కళాకారులను సన్మానిస్తున్న దృశ్యం

# మదనపల్లె సహకార సంస్థ హౌస్ బిల్డింగ్ సోసైటీ అధ్యక్షుడుగా రెడ్డి షంషీర్ ఏకగ్రీవం

## కో-ఆపరేటీవ్ ఎన్నికల అధికారి రాజశేఖర్‌రెడ్డి..

**మదనపల్లె, అక్టోబర్ 25 :**
మదనపల్లె సహకార సంస్థ హౌస్ బిల్డింగ్ సోసైటీ నూతన అధ్యక్షుడిగా ఎస్.రెడ్డిషంషీర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రాజశేఖర్‌రెడ్డి వెల్లడించారు. ఈనెల 22న నోటిఫికేషన్ విడుదల చేసి, అదేరోజు నామినేషన్లు స్వీకరించారు. ఎస్.రెడ్డిషంషీర్, బి.మహేష్‌కుమార్, ఎస్.రెడ్డెప్ప, ఎం.పవన్‌కుమార్‌రెడ్డి, నరేష్, వీరవెంకటశివాజీ, శివానందనాయక్, వెంకటాచలపతిలు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో 23న నామినేషన్లు పరిశీలించారు. 24న నామినేషన్ల ఉపసంహరణలో ఎం.పవన్‌కుమార్‌రెడ్డి తన నామినేషన్ ఉపసంహరించు కోవడంతో మిగిలిన ఏడుమంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన అధ్యక్ష, ఉపాధ్యక్ష, సెక్రటరీ పదవులకు ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా ఎస్.రెడ్డిషంషీర్, ఉపాధ్యక్షుడిగా రెడ్డెప్ప, కార్యదర్శిగా మహేష్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మిగిలిన నలుగురు సభ్యులుగా కొనసాగుతారని ఎన్నికల అధికారి రాజశేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు.

***అక్రమాలకు చెక్‌పెట్టేందుకే హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలు..***

మదనపల్లె పరిసర ప్రాంతాలలో 239మంది సభ్యులతో ఓటర్లు కలిగి ఉండగా, ఐదేళ్ళ పదవీకాలం కొనసాగే ఈ ఏడుగురు సభ్యులు అక్రమాలకు చెక్ పెడుతారని అధికారులు భావిస్తున్నారు. ఈ ఎన్నికలలో పోటాపోటీగా ఉంటాయనే.. నామినేషన్లు భారీ పోలీస్ బందోబస్తు మధ్య నిర్వహించారు. రెండు నుంచీ మూడు వర్గాలు పోటీపడే అవకాశం ఉంటాయని అధికారులు భావించారు. అందుకు భిన్నంగా ఎన్నికలు సజావుగా ఏకగ్రీవంగా జరిగిపోయాయి. నూతన హౌస్ బిల్డింగ్ సోసైటీ కమిటీ అధ్యక్షుడు రెడ్డిషంషీర్‌ని టౌన్‌బ్యాంక్ డైరెక్టర్ నాదెళ్ల శివప్రసాద్, డివిజినల్ సహకార సంస్థ అధికారులు అభినందించారు.


మదనపల్లె హౌస్ బిల్డింగ్ సోసైటీ నూతన అధ్యక్షుడు రెడ్డిషంషీర్, సెక్రటరీ మహేష్‌కుమార్, ఉపాధ్యక్షుడు రెడ్డెప్పను అభినందిస్తున్న సహచరులు


మదనపల్లె హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఏడుగురు సభ్యులను అభినందిస్తున్న కోఆపరేటివ్ సహకార సంస్థ అధికారులు

# అవసరమైతే తప్ప బయటకు రావద్దు

## అన్ని మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు.. సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి..

**మదనపల్లె, అక్టోబర్ 25 :**
రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సూచనల మేరకు అన్నమయ్య జిల్లా మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల పరిధిలో భారీవర్షాల హెచ్చరికల నేపథ్యంలో అత్యవసరం అయితే బయటకు రావద్దని మదనపల్లె సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి కోరారు. భారీవర్షాల హెచ్చరికల నేపథ్యంలో శనివారం సాయంత్రం కురబలకోట తహసీల్దార్ కార్యాలయం ఎంపీడీఓ కార్యాలయాలను పరిశీలించి సిద్ధతను సమీక్షించారు. క్షేత్రస్థాయి నుంచీ మండలస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉంటూ చెరువులు కుంటలు చెక్‌డ్యామ్‌లు వంకలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ు మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌ను 24 గంటలు పనిచేసేలా, ప్రజలు సంప్రదించాల్సిన నంబర్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర బృందాలు అయిన జేసీబీలు, ఫైర్ సిబ్బంది, శానిటేషన్, చెట్లు నరుకే బృందాలను సిద్ధం చేసుకోవాలని, అవసరమైతే వెంటనే విధుల్లో పాల్గొనాలని సూచించారు. పట్టణ మండల పరిధిలలోని లోతట్టు ప్రాంతాలు, ముంపు ప్రమాద ప్రాంతాలు గుర్తించి, తాత్కాలిక శరణార్థ కేంద్రాలు సిద్ధంగా ఉంచి, ఆహారం, శానిటేషన్, వైద్య సౌకర్యాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. చెరువులు మొరవ పోతున్నపుడు, రహదారులపై నీరు నిలిచినప్పుడు, పోలీసుల సహకారంతో ట్రాఫిక్ మళ్లింపు ప్రజల భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువుల కట్టలు, మొరవలు పరిశీలించి, శుభ్రపరచి, అవసరమైతే బలపరచాలని ఆదేశించారు. గ్రామాలలో ప్రజలకు వర్షాల పరిస్థితి గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అవసరం లేని ప్రయాణాలను నివారించాలని సూచించారు. ఏదైనా ఘటన లేదా అత్యవసర పరిస్థితి తక్షణమే ఆలస్యం చేయకుండా కంట్రోల్ రూమ్‌కి తెలియజేయాలని సూచించారు. సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, స్థానిక స్థాయి అధికారుల సమన్వయం, సమయానుకూల నివేదికలు, తక్షణ స్పందన అవసరమని పేర్కొన్నారు, తద్వారా ప్రజల భద్రతను కాపాడి నష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు.


కురబలకోట తహసీల్దారు, ఎంపీడీఓ కార్యాలయాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి


కురబలకోట తహసీల్దారు, ఎంపీడీఓ కార్యాలయాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి

# ప్రజా సంక్షేమ పథకాలు జగన్‌కే సాధ్యం

## పీపీపీ విధానంతో వైద్యం దూరం చేస్తున్న సిఎం చంద్రబాబు.. వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్..

**మదనపల్లె, అక్టోబర్ 25 :**
ప్రజా సంక్షేమ పథకాలు జగన్‌కే సాధ్యం అని వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అన్నారు. పీపీపీ విధానంతో సిఎం చంద్రబాబు వైద్యవిద్యను పేదలకు దూరం చేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, మాజీ సీఎం జగనన్న పిలుపుమేరకు మెడికల్ కళాశాల పరిసరప్రాంతాల పేదల నుంచీ కోటి సంతకాల సేకరణ నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లి, బండ్లపాయి, కొండయ్యగారిపల్లి, రాచవేటివారిపల్లి గ్రామ పంచాయతీ కేంద్రాలలో మదనపల్లె ఇన్‌చార్జ నిసార్‌అహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిసార్‌అహమ్మద్ మాట్లాడుతూ

అయిదు సంవత్సరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మాజీ సీఎం సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడితే వాటిని నేటి సీఎం కాలరాస్తున్నాంన్నారు. రాష్ట్రంలో పేదప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించటానికి 17 వైద్యకళాశాలలు తీసుకు రావడం జరిగింది. వాటిలో ఇప్పటికే మూడు వైద్యకళాశాలలు పూర్తికాగా, మిగిలిన వైద్య కళాశాలలు పీపీపీ విధానం తీసుకురావడం దారుణం అన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటులో పీపీపీ విధానాన్ని ప్రజలు, మహిళలు ప్రతిఒక్కరూ వ్యతిరేకిస్తున్నా., మాజీసీఎం జగన్‌రెడ్డిపైన వున్న కోపం కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం.. ప్రజలకు శాపంగా మారిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. ముందుగా రాచవేటివారిపల్లిలో స్థానిక వైసిపి నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించి, కోటి సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించారు. అనంతరం రెడ్డివారిపల్లె, బండ్లపాయి, కొండయ్యగారిపల్లిలో కోటి సంతకాల రచ్చబండ సమావేశం నిర్వహించారు.

గ్రామీణప్రాంతాలలో ప్రజలు, రైతులు, మహిళలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, స్థానిక ప్రజలు సంతకాల ఉద్యమంలో పాల్గొన్నారు. కరోన కష్టకాలంలో ప్రజలకు ఎంతో సేవ చెస్తే చంద్రబాబు రెండేళ్ళు హైదరాబాదులో ఉంటూ.. ప్రజలను పట్టించుకోకుండా, ప్రజల మద్యకు రాకుండా రాజకీయ హైడ్రామా చేశారని ఎద్దేవా చేశారు. కరోన కాలంలో ప్రజల కష్టాలను గుర్తించిన వ్యక్తి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అని కితాబునిచ్చారు. మరోవైపు జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. మెడికల్ కళాశాల ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. జగన్మోహన్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, వాటిపై రాజకీయం చేస్తూ.. ప్రైవేటు ప్రభుత్వ ప్రాపర్టీ విధానంలోకి తీసుకు రావడం దారుణం అన్నారు. జగన్మోహన్ రెడ్డిపైన కక్ష్యతో పేదలకు వైద్యం దూరం చేస్తున్నారని, దీనిని ప్రజలు అర్థం చేసుకుని కోటి సంతకాల ఉద్యమానికి మద్దతు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి, రమణారెడ్డి, ఎంపీపీ నర్సింహులు, రఘునాథ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, శంకర్ రెడ్డి, అసదుల్లా, ఇమామ్ ఖాన్, హేమంత్ కుమార్, ఖాదర్ బాషా, రవితేజ, రెడెమ్మ, నరేంద్ర, రామమోహన్ రెడ్డి, రమ్య, విజయభాస్కర్ రెడ్డి, నాగరాజ్, షావల్లి తదితరులు పాల్గొన్నారు.


రచ్చబండ కోటిసంతకాల సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ నిసార్ అహమ్మద్

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన

## చట్టాలే ప్రతి ఒక్కరికి రక్షణ.. యస్ఐ శివ..

**బెళుగుప్ప, అక్టోబర్ 25:**
సమాజంలో ప్రతి ఒక్కరికి చట్టాలే రక్షణ అని వివిధ చట్టాలపై విద్యార్థులకు యస్ఐ శివ అవగాహన కల్పించారు. శనివారం బెళుగుప్ప మండలం పరిధిలోని కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం ఉషారాణి ఆధ్వర్యంలో యస్ఐ శివ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులతో యస్ఐ శివ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల సేవల కోసం పోలీసు పడే శ్రమ ను గురించి తెలిపారు. ముఖ్యంగా నేటి సమాజంలో విద్యార్థులు ప్రతి ఒక్కరితోనూ చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థుల పట్ల ఎవ్వరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే మీ తల్లిదండ్రులకు కానీ, ఉపాధ్యాయులకు కానీ తెలియజేయాలన్నారు. అలాగే ఫోక్సో చట్టంతోపాటు వివిధ రకాల చట్టాలను విద్యార్థులకు వివరించారు. వీటితోపాటు సైబర్ నేరగాళ్ల తో జాగ్రత్తగా ఉండాలని మీ కుటుంబ సభ్యులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉషారాణి, యస్ఐ శివ, ఉపాధ్యాయ బృందం, పోలీసులు పాల్గొన్నారు..


పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వివిధ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న యస్ఐ శివ


కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న యస్ఐ శివ

# పొజిషన్ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలా చూడండి

## ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 25:**
స్వంత స్థలము కలిగివుండి ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించుకునే వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఆలస్యం జరుగుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. దీనిపై తహసీల్దార్లు వేగంగా స్పందించి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆమె ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై ఎమ్మెల్యే పరిటాల సునీత సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల గృహ నిర్మాణ శాఖ పి.డిలు, ఈ.ఈలు డి.ఈలు, ఏ.ఈలు పాల్గొన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన%-% బి.ఎల్.సి. హౌసింగ్ కార్యక్రమం, ఎన్టీఆర్ హౌసింగ్ 2016 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్ లో సర్వే చేయటం, 2021 నుంచి 2024 వరకు మంజూరై పూర్తైనవి, ఇంకా పనులు జరుగుతున్నవి.. అసలు ఇళ్లే నిర్మించుకోని వారు ఎంత మంది ఉన్నారు వంటి అంశాల గురించి చర్చించారు. ప్రస్తుతం హౌసింగ్ విభాగంలో సర్వే జరుగుతున్న విషయంపై ప్రధానంగా చర్చించారు. ఇందులో తహసీల్దార్ల నుంచి పొజిషన్ సర్టిఫికెట్ ఆలస్యమవుతోందని కొందరు అధికారులు చెప్పారు. ఈ సమస్యను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని.. ఆన్ లైన్ లో సర్టిఫికెట్ త్వరగా వచ్చేలా చూస్తామన్నారు. సర్వే విషయంలో సచివాలయ సిబ్బంది వేగంగా పని చేసేలా ఎంపీడీఓలు, రెవెన్యూ, హౌసింగ్ విభాగం అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. నవంబర్ 5వ తేదీ లోగా సర్వే పూర్తి కావాలన్నారు. గత ప్రభుత్వంలో ఇంటి పట్టాలు తీసుకున్నా.. ఇప్పటి వరకు ఇళ్లు నిర్మించుకోని వారి వివరాల గురించి ఆరా తీశారు. ఈ పట్టాలు రద్దైతే కొత్తవారికి ఇచ్చే అవకాశం ఉంటుందని..ఈ అంశంపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద ఇళ్ల నిర్మాణాలకు రూ.1.50లక్షలు మాత్రమే ఇస్తున్నారని.. ఇది ఏమాత్రం సరిపోవడం లేదన్న అభిప్రాయం లబ్ధిదారుల్లో ఉందన్నారు. ఈ మొత్తాన్ని పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 2.0 పథకము క్రింద అర్హులైన లబ్ధిదారులు ఆవాస్ ప్లస్ 2024 మొబైల్ యాప్ లో ఇంజినీరింగ్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దీనిపై తగిన ప్రచారం జరగాలన్నారు. ఆ దిశగా అధికారులు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



# పాపంపేటలో ఒక్క ఇటుకను కూడా ఎవరూ కదలించలేరు

## ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ..

**అనంతపురం రూరల్, అక్టోబర్ 25:**
పాపంపేటలో ఎవ్వరూ ఒక్క ఇటుక కూడా కదిలించలేరని.. ఇది ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ వైపు నుంచి ఇస్తున్న మాట అంటూ ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. గత కొన్ని రోజులుగా పాపంపేటలో భూ వివాదంపై వస్తున్న ఆరోపణల మీద ఆయన తీవ్రంగా స్పందించారు. కళ్యాణదుర్గం రోడ్డు లోని పాపంపేటలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. పాపంపేట భూ వివాదంపై ఆయన కూలంకశంగా వివరించారు. అసలు ఇక్కడ భూసమస్య గురించి తన వద్ద కూడా సరైన సమాచారం లేదని.. అధికారులతో రెండు రోజుల పాటు మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నానన్నారు. వాస్తవంగా ఇక్కడ 930 ఎకరాల్లో భూ సమస్య అంటూ ప్రజల్ని భయాందోళనకు గురి చేశారన్నారు. కానీ వాస్తవంగా ఇక్కడ సమస్య ఉన్నది కేవలం 20ఎకరాల్లో మాత్రమేనన్నారు. అది కూడా కోర్టులో ఉందన్నారు. భూమి మాది అంటున్న వారు, బాధితులు ఇరు పక్షాల వారు కోర్టులో వాదనలు వినిపించారన్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయ నిరుద్యోగిగా మారిన ప్రకాష్ రెడ్డి, అతని లాంటి మరికొందరు వైసీపీ నాయకులు ఈ వివాదాన్ని సృష్టించారన్నారు. ఇటీవల ప్రకాష్ రెడ్డిని ఇన్ ఛార్జిగా కూడా తొలగిస్తారన్న ప్రచారం జరుగుతోందని.. అందుకే లేని వివాదాన్ని సృష్టించి.. జగన్ రెడ్డి దృష్టిలో పడాలని చూస్తున్నారన్నారు. మొదట ఇది 930ఎకరాల కబ్జా అన్నారని.. 10వేలు ఇళ్లు కూలుస్తున్నారని.. 10వేల కోట్లు స్కాం అంటూ ప్రచారం చేశారన్నారు. ఆ తర్వాత 300ఎకరాలన్నారు.. మొన్న 160ఎకరాలంటూ ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు కేవలం 20ఎకరాల కోసమే ఇదంతా జరుగుతోందని అసలు వ్యక్తులు చెప్పారన్నారు. తన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు ప్రకాష్ రెడ్డి ఇక్కడ భయాందోళనలు సృష్టించారన్నారు. పాపంపేటలో ఒక్క ఇంటి మీద చేయి పడినా.. అది మా ఇంటి మీద పడినట్టేనని.. వదంతులు ఎవరూ నమ్మవద్దని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. మీ ఇంటి జోలికి ఎవరూ రాలేరని.. మీ మీద చెయి పడాలంటే.. అది మమ్మల్ని దాటి పోవాలన్నారు.

మట్టి అంటించి పక్కన వారి పై వేయడంలో వైసీపీ వాళ్ళు దిట్ట అని.. అందులో భాగంగానే ప్రకాష్ రెడ్డి ఈ వివాదాన్ని తీసుకొచ్చారని శ్రీరామ్ అన్నారు. గతంలో విద్యారణ్యనగర్ లో జరిగిన వివాదం గురించి శ్రీరామ్ క్లారిటీ ఇచ్చారు. విద్యారణ్య నగర్ లో భూ సమస్య వచ్చిందని.. బాధితులంతా తన వద్దకు వస్తే.. 2కోట్లకు 4.20ఎకరాలు వచ్చేలా చూశామన్నారు. అయితే ఆరోజు కూడా ప్రకాష్ రెడ్డి ఇలానే అడ్డం పడ్డారన్నారు. పైగా తాను ఇందులో డబ్బు తీసుకున్నట్టు ప్రచారం చేశారన్నారు. ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక కొత్త వివాదాన్ని సృష్టించారన్నారు. ఇక్కడ బాధితులు ఆయన వద్దకు వెళ్తే.. భూమి నాకు రిజిస్టర్ చేయండి.. నేను చూసుకుంటా అని ప్రకాష్ రెడ్డి చెప్పిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. వారు బయట భూమి సెటిల్ చేసుకుంటామంటే.. కోర్టుకు వెళ్లమని ప్రోత్సహించారన్నారు. అక్కడ చివరకు ఇళ్లు కూల్చే వరకు వివాదాన్ని తీసుకెళ్లారన్నారు. ఇళ్ల కూల్చివేతను అడ్డుకునేందుకు తాము అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశామన్నారు. అప్పుడు కలెక్టర్, ఆర్డీఓతో పాటు అందరి అధికారులతో మాట్లాడమన్నారు. కానీ కోర్టు ఆదేశాలు ఉండటంతో కొన్ని ఇళ్లు కూల్చేవేశారన్నారు. ప్రకాష్ రెడ్డి ఈ విషయంలో అందర్నీ తప్పుదోవ పట్టించారన్నారు. వివాదాన్ని సృష్టించేది ప్రకాష్ రెడ్డే.. ఆతర్వాత దాన్ని నేనే పరిష్కరిస్తానంటూ భ్రమ కల్పించేది ఆయనేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. ఇక్కడ కాలనీలకు నీరు ఇస్తున్నామని.. రోడ్లు వేయిస్తున్నామన్నారు. ఈ అభివృద్ధిని పక్కదోవ పట్టించడానికే ప్రకాష్ రెడ్డి ఇలాంటివి తెరపైకి తెస్తున్నారన్నారు. అసలు ఈ వివాదం గురించి తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని శ్రీరామ్ అన్నారు. ఇందులో తన పేరు లాగితే.. నేను ఇలా బయటకొొచ్చి మాట్లాడుతానని.. అందుకే తన సోదరుడు సిద్ధార్థ మీద నిందలు వేశారన్నారు. సిద్ధార్థ స్థానికంగా ఉండరని.. ఎప్పుడైనా వచ్చినప్పుడు స్థానికులతో మాట్లాడి వెళ్తుంటారన్నారు. సిద్ధార్థపై నిందలు వేస్తే మాట్లాడరని ప్రకాష్ రెడ్డి ఇలాంటి ఆరోపణలు చేశారన్నారు. అసలు మొదటి నుంచి జిల్లాలో ప్రజల పక్షాన నిలబడేది, నిలబడుతున్నది పరిటాల కుటుంబమేనన్నారు. అప్పుడు.. ఇప్పుడు మేము ప్రజల పక్షాన ఉంటామన్నారు.


మాట్లాడుతున్న ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్



## రాజాసాబ్ ప్రమోషన్‌లో కొత్త ఒరవడి

ప్రత్యేకంగా షూట్ చేస్తున్న ప్రమోషన్ వీడియో ప్రభాస్ అభిమానులకు, సినీ ప్రేక్షకులకు ఒక ఆసక్తికరమైన వార్త తెర మీదకు వచ్చింది. 'రాజా సాబ్' సినిమా విడుదలకు ముందు చిత్ర యూనిట్ మరో ట్రైలర్‌ను విడుదల చేయాలని యోచిస్తోంది. అయితే, ఈసారి ట్రైలర్ విషయంలో దర్శకుడు మారుతి ఒక సరికొత్త పద్ధతిని అనుసరించబోతున్నారు. సాధారణంగా సినిమాలలోని కీ షాట్స్‌తో ట్రైలర్ కట్ చేస్తుంటారు. కానీ, 'రాజా సాబ్' కోసం విడుదల చేయబోయే ఈ రెండో ట్రైలర్‌ను సినిమాలోని సన్నివేశాలతో కాకుండా, దీనికోసం స్పెషల్‌గా షూట్ చేయాలని దర్శకుడు మారుతి భావిస్తున్నారు. ఈ స్పెషల్ వీడియో ప్రమోషనల్ వీడియోలా ఉంటూనే, పూర్తిస్థాయి ట్రైలర్ అంత ఎఫెక్ట్‌ను కలిగించేలా డిజైన్ చేయబోతున్నారు. ఓ రకంగా చూస్తే, సినిమా ప్రమోషన్స్‌లో 'రాజా సాబ్' తో ఒక కొత్త ట్రెండ్ మొదలు కావచ్చు. అయితే ఇది పూర్తిగా కొత్త స్ట్రాటజీ అని చెప్పలేం. ఎందుకంటే సినిమా మీద ఆసక్తి కలిగించేలా ఉన్నా కొన్ని డైలాగ్స్, షాట్స్ తో చేసిన కొన్ని ట్రైలర్స్ ఇప్పటికే రిలీజ్ చేసి తర్వాత సినిమాలో అవి లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ఈ సినిమా విషయంలో కూడా దాదాపుగా అదే స్ట్రాటజీ ఫాలో అవ్వబోతున్నారు. ఈ వినూత్న ప్రమోషనల్ స్ట్రాటజీ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో వేచి చూడాలి.

## నా దొంగమొగుడు తెల్ల దుస్తులేసాడు



సినిమా ప్రపంచంలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, ఎప్పుడూ తన సినిమాలతోనే కాదు, తన స్టైల్‌తో కూడా చర్చల్లో ఉంటారు. పుట్టింది బెంగళూరులో అయినా తెలుగు కుటుంబానికి చెందిన ప్రశాంత్ చిన్నప్పటి నుంచి టాలీవుడ్ ప్రభావంలో పెరిగాడు. ఆ ప్యాషన్‌నే ఆయన కెరీర్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన దర్శకత్వం వహించిన కేజీఎఫ్ చాప్టర్ 1, 2, అలాగే సలార్ చిత్రాలు పాన్ ఇండియా స్థాయిలో సెన్సేషన్‌గా నిలిచాయి. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో డ్రాగన్ వర్కింగ్ టైటిల్ పేరుతో ఓ భారీ సినిమా తెరకెక్కిస్తున్నారు. అయితే ప్రశాంత్ నీల్ సినిమాల్లో ఒక కామన్ ఫీచర్ అందరికీ తెలుసు ఆయన సినిమాలు అన్నీ డార్క్ షేడ్, ఇంటెన్స్ మూడ్ లోనే ఉంటాయి. హీరో నుంచి సపోర్టింగ్ ఆర్టిస్టుల వరకు అందరూ బ్లాక్ డ్రెస్‌ల్లో కనిపిస్తారు. షూటింగ్ లొకేషన్లు కూడా పొగతో, బొగ్గు బ్యాక్‌డ్రాప్‌లతో నిండిపోతాయి. ఈ కారణంగా అభిమానులు సరదాగా 'నీల్‌కి ఈ బ్లాక్ మీద పిచ్చేంటి?' అని కామెంట్లు చేస్తుంటారు. అయితే, ఈ సారి మాత్రం ప్రశాంత్ నీల్ తన అభిమానులను ఆశ్చర్యపరిచాడు. ఎందుకంటే ఆయన మొదటిసారి నల్ల దుస్తులు వదిలేసి తెల్ల సాంప్రదాయ డ్రెస్‌లో కనిపించాడు. ఒక కుటుంబ వేడుకలో భాగంగా అలా రెడి అయ్యారు. ఆ లుక్ చూసిన ఆయన భార్య లిఖితా రెడ్డి ఎమోషనల్ అయి, వెంటనే సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఫైనల్‌గా నా దొంగ మొగుడు తెల్ల బట్టలు వేసాడు అని సరదాగా రాసిన లిఖితా పోస్ట్ క్షణాల్లో వైరల్ అయిపోయింది. అభిమానులు కూడా ఆ ఫోటోపై ఫన్నీ, లవ్‌ఫుల్ కామెంట్లు పెడుతున్నారు. ఎప్పుడూ కఠినమైన, ఇంటెన్స్ లుక్‌లో కనిపించే ప్రశాంత్ నీల్ ఈ సారి సింపుల్ తెల్ల దుస్తుల్లో కనిపించడంతో, అభిమానులు 'సర్‌కి ఈ లుక్ సూపర్‌గా సూట్ అయ్యింది' అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ద గర్ల్‌ఫ్రెండ్ అందరికీ కనెక్ట్ అయ్యే కథ



రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. ఇందులో రష్మికకు జోడీగా దీక్షిత్‌శెట్టి నటిస్తున్నారు. నవంబర్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ధీరజ్ మాట్లాడుతూ.. రష్మిక ఈ సినిమాపై ఎంతో నమ్మకంగా ఉన్నారని.. విడుదలయ్యాక రెమ్యూనరేషన్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కర్నూలు బస్సు ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని రష్మిక విచారం వ్యక్తం చేశారు. జాగ్రత్తగా ఉండండి అని అందరూ చెబుతారని.. కానీ, అలాంటి పరిస్థితుల్లో మన చేతిలో ఏమీ ఉండదన్నారు. ఇక సినిమా గురించి మాట్లాడుతూ ఇది ప్రేమకథే కానీ.. ఇప్పటివరకూ ఇలాంటి కథను ఎవరూ తెరకెక్కించలేదన్నారు. చాలా సున్నితమైన కథతో దీన్ని రూపొందించారు. ఈ సినిమా కచ్చితంగా అందరికీ కనెక్ట్ అవుతుంది. నాకు బాక్సాఫీసు నంబర్లు, సక్సెస్ తెలియవు.. ఆడియన్స్‌కు మంచి కథ చెప్పాలని మాత్రమే ఆలోచిస్తాను అని చెప్పారు. రిలేషన్‌లో ఉన్నవారు ఎవరైనా ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు. నిజజీవితాలకు దగ్గరగా ఉంటుందీ చిత్రం. నా టీమ్ సపోర్ట్ వల్లే ఈ సినిమాను రూపొందించ గలిగాను. ట్రెండ్‌లో ఉన్న అంశాలతోనే సినిమాలు తెరకెక్కించాలి అనే ఆలోచనను పక్కనపెట్టి ఒక మంచి కథతో మీ ముందుకు వచ్చాం. ప్రేక్షకుల సపోర్ట్ కావాలి. దీక్షిత్, రష్మిక గురించి చాలా చెప్పాలి. ఏ దర్శకులకైనా ఇలాంటి నటీనటులు దొరకడం అదృష్టం. వారి పాత్రలకు జీవం పోశారు. ఈ ఇద్దరూ ఇరగదీశారు. 13 ఏళ్ల నుంచి ఈ కథ గురించి ఆలోచిస్తున్నాను. నేను హాస్టల్‌లో ఉన్నప్పుడు జరిగిన ఓ చిన్న సంఘటన ఈ సినిమాకు పునాది. 5 ఏళ్ల క్రితం దాన్ని స్క్రీన్‌ప్లేగా రాసుకున్నాను. అది ఇన్ని రోజులకు మీ ముందుకు వచ్చిందని రాహుల్ రవీంద్రన్ అన్నారు. దీక్షిత్‌శెట్టి, రష్మిక అద్భుతంగా నటించారు. కచ్చితంగా ఈ చిత్రానికి అవార్డు వస్తుంది. రష్మిక అనడం కంటే ఇండియన్ క్రష్మిక అనాలేమో. ఈ సినిమాకు ప్రేయసితో వెళ్లే అబ్బాయిలు జాగ్రత్తగా ఉండాలి. ÷-లకైమాక్స్ అయ్యాక ఆ అమ్మాయి మిమ్మల్ని హగ్ చేసుకుంటే మీరు మంచి బాయ్‌ఫ్రెండ్.. సైలెంట్‌గా వెళ్లిపోతే మాత్రం కొట్టడం ఖాయం అని బన్నీ వాసు సరదాగా చెప్పారు.



## ఖైదీ 2 సీక్వెల్..

దర్శకుడు లోకేష్ కనగరాజ్ చివరిగా రజనీకాంత్ హీరోగా కూలీ అనే సినిమా చేశాడు. అతని గత సినిమాలతో పోలిస్తే, ఆ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేదు. చెప్పుకోదగ్గ కలెక్షన్స్ వచ్చాయి, కానీ లోకేష్ కెరీర్‌లోనే అది వీకెస్ట్ వర్క్ అనే ముద్ర పడింది. ఈ సినిమా తర్వాత కమల్ హాసన్, రజనీకాంత్ కలిసి చేస్తున్న సినిమా కూడా లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తాడని అందరూ భావించారు. అయితే, అది నిజం కాదని తర్వాత తెలిసింది. అయితే, ఎట్టకేలకు మరోసారి రజనీకాంత్ అనే సినిమా చేసి హిట్ కొట్టాలని ఆయన ప్రయత్నం చేసినట్టు కూడా వార్తలు వచ్చాయి. అయితే, ఆ వార్తలన్నీ కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయి. తాజాగా అందుతున్న సమాచారం మేరకు, లోకేష్ తన తర్వాతి సినిమాగా కార్తి హీరోగా నటించిన ఖైదీ సినిమాకి సీక్వెల్‌గా ఖైదీ 2 చేయబోతున్నాడు. ఈ సినిమా లోకేష్ కనగరాజ్ సినిమాకి యూనివర్స్‌లో భాగంగా ఉండబోతోంది. ఈ సినిమాకి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు మొదలైనట్లుగా అధికారిక సమాచారం. కార్తి హీరోగా వచ్చిన ఖైదీ సినిమా అప్పట్లో పెద్ద బ్లాక్ బస్టర్ హిట్ అయింది. దానికి సీక్వెల్‌గా ప్లాన్ చేస్తున్నా, ఖైదీ 2 ఎలా ఉండబోతుందా అని ఆసక్తి రేగుతోంది.

## ఆకట్టుకుంటున్న బాహుబలి ట్రైలర్

పాన్ ఇండియాను ఊపేసిన బాహుబలి రెండు చిత్రాలు ఒక్కటిగా రాబోతున్నాయి. పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 'బాహుబలి' చిత్రాన్ని మరోసారి విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో అక్టోబర్ 31న మూవీని విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేయగా విపీరీతంగా వైరల్ అవుతోంది. ఇద్దరు మిత్రులు.. ఒక సింహాసనం, ఇద్దరు మహిళలు.. ఒక యుద్ధం, రెండు వాగ్దానాలు.. ఒక ఉల్లంఘన, రెండు చిత్రాలు.. ఒక అనుభవం పేరుతో చిత్రబృందం ఆకట్టుకునేలా ట్రైలర్‌ను తీర్చిదిద్దింది.






Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.